

# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



పెట్టుబడులకు ఏపీ అనువు: సవిత

3

# సమన్వయమే మనబలం



- పది రోజుల దూరంలో ఎమ్మెల్సీ ఎన్నికలు
- కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించాలి
- సార్వత్రిక ఎన్నికల స్ట్రైక్ రేట్ దాటాలి
- రూ.7 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు
- 4 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు..
- 8 నెలల ప్రభుత్వ ప్రగతిని వివరించండి
- టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పిలుపు

2

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 10 రోజుల సమయమే ఉంది. మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలి. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పనిచేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే మెరుగ్గా ఉండాలి. 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించేలా నాయకులంతా సమష్టిగా పనిచేయండి. ప్రతి ఎన్నిక మనకు పరీక్షవంటిదే. అయితే, ప్రతి ఎన్నికలోనూ కూటమి విజయం సాధించాలి.

-టెలికాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

2




## నేడు తిరుపతికి సీఎం చంద్రబాబు

- టెంపుల్ ఎక్స్‌పోకు హాజరవుతున్న మూడు రాష్ట్రాల సీఎంలు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం మధ్యాహ్నం తిరుపతికి వెళ్లనున్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో నిర్వహిస్తోన్న టెంపుల్ ఎక్స్‌పో ప్రారంభ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరవుతారు. 17నుంచి 19 వరకూ మూడు రోజులపాటు తిరుపతిలో టెంపుల్ ఎక్స్‌పో జరగనుంది.



3

శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం సమీపంలోని స్వర్ణభారత్ ట్రస్టులో జరిగిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి మనవడు విష్ణు-సాత్విక వివాహ మహోత్సవానికి హాజరైన విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్.
వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న కొత్త దంపతులకు మంత్రి లోకేష్ ఆశీర్వాద శుభాకాంక్షలు అందిస్తోన్న దృశ్యం.

## భక్తుల సౌకర్యమే ప్రధానం

- శ్రీకాళహస్తి బ్రహోత్సవాల ఏర్పాట్లపై హోంమంత్రి సమీక్ష
- ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లను పరిశీలించిన అనిత
- భద్రతా ఏర్పాట్లు, వసతి సౌకర్యాలపై అధికారులతో చర్చ
- శాఖలు సమన్వయంతో పనిచేయాలని హోంమంత్రి ఆదేశం
- భక్తుల సౌకర్యార్థం సైన్ బోర్డులపై దృష్టి పెట్టాలని సూచన



4



2

## ప్రజ్ఞాశాలి కృష్ణవేణి

- ఆమె మరణం బాధాకరం: చంద్రబాబు
- సంతాపం ప్రకటించిన బాలయ్య, లోకేష్, మంత్రులు



2

## 'చేనేత'కు అండనివ్వండి

కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి సవిత విజ్ఞప్తి



4

## 'పంచాయతీ'ల ప్రగతే లక్ష్యం




5

## 'కల్తీ నెయ్యి'లో ఎవరి వాటా ఎంత?

చైతన్యరథం

# సమన్వయమే మహాబలం

## పది రోజుల దూరంలో ఎమ్మెల్సీ ఎన్నికలు - కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించాలి



- సార్వత్రిక ఎన్నికల స్ట్రైక్ రేట్ దాటాలి
- రూ.7 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు
- 4 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు..
- 8 నెలల ప్రభుత్వ ప్రగతిని వివరించండి
- టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పిలుపు


అమరావతి (చైతన్య రథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు 10 రోజుల సమయమే ఉందని, మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పనిచేయాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే మెరుగ్గా ఉండాలన్నారు. ఉమ్మడి గుంటూరు- కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు. కూటమి నేతలతో సీఎం చంద్రబాబు ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించేలా నాయకులంతా సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు. ప్రతి ఎన్నిక పరీక్షవంటిదేనని.. ప్రతి ఎన్నికలోనూ కూటమి విజయం సాధించాలని తేల్చిచెప్పారు. మూడు పార్టీల అభ్యర్థులు కలిసికట్టుగా పనిచేయడం సహా క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలని, ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. ప్రజలు మనపై నమ్మకంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పు ఇచ్చారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నామన్నారు. వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించామని, పాలనలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చామని చెప్పారు. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పించాం. దాదాపు రూ. 7లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నాం.. దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నెలా 64 లక్షలమందికి పెన్షన్ ఇస్తున్నాం. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయి పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో రూ. 780 కోట్లు చెల్లించాం. ఉద్యోగులకు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నాం. ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టింది. చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనపై ఉంది.

# ప్రజ్ఞాశాలి కృష్ణవేణి



### ఆమె మరణం బాధాకరం: చంద్రబాబు

### సంతాపం ప్రకటించిన బాలయ్య, లోకేష్, మంత్రులు



అమరావతి (చైతన్య రథం): సినీ నిర్మాత, నటి కృష్ణవేణి మృతి బాధాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. స్టూడియో అధినేతగా, వివిధ చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించి, రఘుపతి వెంకయ్య అవార్డు పొందిన కృష్ణవేణి తెలుగు సినీకీర్తిని నలు దిక్కులకు చాటారన్నారు. కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని సీఎం ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలి: బాలకృష్ణ**



రఘుపతి వెంకయ్య అవార్డు గ్రహీత, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు నటజీవితానికి తొలుత అవకాశం అందించిన కృష్ణవేణి మనకు దూరం కావడం బాధాకరమని నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. 'కృష్ణవేణి బహుముఖ ప్రజ్ఞాశాలి. నటిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా తెలుగు సినీ చరిత్రలో ఆమెది ప్రత్యేక అధ్యాయం. మన దేశం లాంటి గొప్ప చిత్రాలు నిర్మించి సమాజంలో ఉన్నత విలువలను పెంచడానికి కృషి చేశారు. ప్రభుత్వ పరంగా ఎన్నో అవార్డులు అందుకొన్నారు. ఇటీవల ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకలలో, అంతకుముందు ఎన్టీఆర్ సెంటినరీ సెలబ్రేషన్స్ సందర్భంగా కృష్ణవేణి ఘనంగా సత్కరించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కృష్ణవేణి మృతి వ్యక్తిగతంగా తీరని లోటని అంటూ.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

**సినీ పరిశ్రమకు ఆమె తొలి వెలుగు: లోకేష్**



తెలుగు చలనచిత్ర రంగంలో తమదైన ముద్ర వేసిన సినీ నిర్మాత, తొలితరం హీరోయిన్ కృష్ణవేణి మృతి బాధ కలిగించిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. శోభనాచల స్టూడియో అధినేతగా, వివిధ చిత్రాలకు నిర్మాతగా, నటిగా ఆమె ఎనలేని సేవలు అందించారని, రఘుపతి వెంకయ్య అవార్డుతో ప్రతిష్టాత్మక అవార్డులను సాధించిన కృష్ణవేణి తెలుగు సినీ పరిశ్రమకు వన్నె తెచ్చిన స్ఫూర్తిదాయక మహిళగా అభివర్ణించారు. కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

**ఆమె సేవలు అమోఘం: దుర్గేష్**



కృష్ణవేణి మృతిపట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం వ్యక్తం చేశారు. అనేక భాషల్లో నటించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు తెచ్చుకున్న కృష్ణవేణి మృతి సినీ రంగానికి తీరనిలోటుగా అభివర్ణించారు. తన సినిమాల ద్వారా సమాజానికి మంచి సందేశాన్నిస్తూ.. పదుల సంఖ్యలో గొప్ప చిత్రాలు తీసి నిండు నూరేళ్లు సంపూర్ణంగా జీవించి పరమపదించిన ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానన్నారు. తెలుగు కళారంగానికి కృష్ణవేణి అందించిన సేవలు అమోఘమంటూ.. ఆమె మృతిపట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మంత్రి దుర్గేష్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

**బాలనటి నుంచి కళామేటి వరకూ..**





సీనియర్ నటి సి.కృష్ణవేణి మరణం పట్ల రాష్ట్ర గనులు భూగర్భ వనరుల మంత్రి కొల్లు రవీంద్ర, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు. బాలనటిగా సినీ రంగప్రవేశం చేసి, తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలలో నటించి ప్రేక్షకుల్ని మెప్పించిన కళామేటిగా ఆమెను అభివర్ణించారు. తొలితరం తారగా అనేకమందికి అవకాశాలు ఇవ్వడమే కాదు, తన అద్భుత నటనతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న కృష్ణవేణి మరణం తెలుగువారికి బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. ఆయా ప్రకటనల్లో కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

# నేడు తిరుపతికి చంద్రబాబు

### టెంపుల్ ఎక్స్‌పోకు హాజరవుతున్న మూడు రాష్ట్రాల సీఎంలు - ఆలయాలపై చర్చ, వర్క్ షాప్




అమరావతి (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం మధ్యాహ్నం తిరుపతికి వెళ్లనున్నారు. ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో నిర్వహిస్తోన్న టెంపుల్ ఎక్స్‌పో ప్రారంభ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరవుతారు. 17నుంచి 19 వరకూ మూడు రోజులపాటు తిరుపతిలో టెంపుల్ ఎక్స్‌పో జరగనుండటం తెలిసిందే. కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబుతో కలిసి మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్.. ముగ్గురూ సదస్సును ప్రారంభిస్తారు. ఎక్స్‌పోలో భాగంగా నిపుణులమధ్య ఆలయాలపై చర్చలు, వర్క్ షాపులు నిర్వహించనున్నారు.

***పటిష్ట భద్రత***

తిరుపతి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు తిరుపతికి వస్తున్న నేపథ్యంలో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లపై పోలీసులు దృష్టి పెట్టారు. టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ -2025కు సీఎం చంద్రబాబు సహా మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరవుతున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో అలసత్వానికి తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని డ్యూటీ పోలీస్‌కు జేసీ శుభం బన్సల్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు సంయుక్తంగా ఆదేశాలిచ్చారు. ఆదివారం రాత్రి రేణిగుంట విమానాశ్రయంలోని ఏఎస్ఎల్‌లో ముందస్తు భద్రత చర్యలను సమీక్షించారు. వైద్య ఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, సేఫ్‌రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్‌సేఫ్టీ తదితర అంశాలపై విధులు కేటాయించబడిన అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం జేసీ, ఎస్పీలు సదస్సు నిర్వహించనున్న ఆశా కన్వెన్షన్ సెంటర్, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాట్లను తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య తదితరులు పరిశీలించారు



# 'చేనేత'కు అండనివ్వండి

### - కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి సవిత విజ్ఞప్తి

న్యూఢిల్లీ: కేంద్ర చేనేత, జౌళి మంత్రి గిరిరాజ్ సింగ్‌ను మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో జరుగుతున్న భారత్ టెక్స్-2025కు హాజరైన గిరిరాజ్ సింగ్‌ను మంత్రి సవిత కలిశారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కేంద్రం చేయూతనందించాలని కోరారు. గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వ అసమర్థత కారణంగా ఏపీలో చేనేత పరిశ్రమ నిర్వీర్యమైందన్నారు. చేనేత ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పించకపోవడంతోపాటు జగన్ ప్రభుత్వంనుంచి ఎటువంటి ప్రోత్సాహం లభించకపోవ డంతో లక్షలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని వివరించారు. చేసిన అప్పులు తీర్చలేక, ఉత్పత్తులు అమ్మకానికి నోచుకోక ఎందరో నేతన్నలు బలవన్మరణాలకు పాల్పడ్డారని కేంద్ర మంత్రి గిరిరాజ్ దృష్టికి సవిత తెచ్చారు. 2024 ఎన్నికల్లో సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాతనుంచి చేనేత రంగానికి మంచిరోజులు ప్రారంభమయ్యాయన్నారు. కొద్ది నెలల కిందటే నూతన టెక్స్‌టైల్స్ పాలసీ తెచ్చామన్నారు. 2014-19 మధ్య ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం అమలు పథకాలన్నింటినీ పునరుద్ధరించామని వివరించారు. వాటితో చేనేత వస్త్రాలపై జీఎస్టీ మినహాయింపునకు సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. నేతన్నలకు 365 రోజులు పని కల్పించాలన్న లక్ష్యంతో నూతన టెక్స్‌టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం అండగావుంటే నేతన్నలకు మరింత ఆర్థిక భరోసా కలిగించే అవకాశముంటుందని కేంద్ర మంత్రి గిరిరాజ్ దృష్టికి మంత్రి సవిత తీసుకెళ్లారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు సాయమందించాలని కోరారు. మంత్రి సవిత వినతులపై కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ సానుకూలంగా స్పందించారు. మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.





# నెల్లూరులో ఐటీ మంత్రి లోకేష్



నెల్లూరు (చైతన్య రథం): మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి మనవడు విష్ణు-సాత్విక వివాహ రిసెప్షన్ ఘనంగా జరిగింది. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం సమీపంలోని స్వర్ణభారత్ ట్రస్టులో నిర్వహించిన కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఏపీ మంత్రులు నారా లోకేశ్, నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్రెడ్డి, కామినేని శ్రీనివాస్ తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న కొత్త దంపతులకు మంత్రి లోకేష్ ఆశీర్వాద శుభకాంక్షలు అందించారు. అంతకుముందు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మార్గమధ్యంలో తనని కలవడానికి వచ్చిన ప్రజలు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి వారినుండి మంత్రి లోకేష్ అర్జీలు స్వీకరించారు. సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కారానికి కృషి చేస్తానని బాధితులకు హామీ ఇచ్చారు. తొలుత, రేణిగుంట ఎయిర్‌పోర్టులో మంత్రి లోకేష్‌ను వెటర్నరీ యూనివర్శిటీ విద్యార్థులు కలిసి సమస్యలు చెప్పుకున్నారు. మంత్రి అచ్చెన్నాయుడితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా లోకేష్ హామీ ఇచ్చారు.







# పెట్టుబడులకు ఏపీ అనువు

**- పారిశ్రామికవేత్తలను ఆహ్వానించిన మంత్రి సవిత**

**- అంతర్జాతీయ భారత్ టెక్స్-2025కు హాజరు**

**- రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని వివరించిన వైనం**

న్యూఢిల్లీ: ఏపీ స్టేట్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అదే అనువైన సమయమని రాష్ట్ర చేనేత, జౌళి మంత్రి ఎస్ సవిత పిలుపునిచ్చారు. టెక్స్‌టైల్స్ విభాగంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సరికొత్త ఫ్రెండ్లీ టెక్స్‌టైల్ పాలసీలను తీసుకొచ్చినట్టు వివరించారు. చేనేతరంగ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుబడులకు ఆకర్షణకు ప్రభుత్వం అనువైన వాతావరణం కల్పించిందని, ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేశ, విదేశీ పెట్టుబడుదారులకు మంత్రి సవిత విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో జరుగుతున్న భారత్ టెక్స్-2025లో పాల్గొనేందుకు వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి మంత్రి ఎస్ సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామికవేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతోపాటు పెట్టుబడుల కోసం కేంద్రం భారత్ టెక్స్-2025 ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోదీ ప్రసంగించారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామికవేత్తలను



కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇటీవలే నూతన టెక్స్‌టైల్స్ పాలసీని తీసుకొచ్చినట్టు చెప్పారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతోపాటు భూకేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేతరంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. ఏపీలో టెక్స్‌టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతోపాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్‌పోలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ... వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్‌టైల్స్ పార్కులు, వీవర్‌శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15శాతం రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల్లో 20 ఆప్కో షోరూమ్‌ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మరమగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. కార్యక్రమంలో మంత్రి సవితవెంట రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు ఢిల్లీ పర్యటనకు వచ్చిన మంత్రి సవితకు ఏపీ భవన్‌లో ఘన స్వాగతం లభించింది.





# భక్తుల సౌకర్యమే ప్రధానం

- శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై హోంమంత్రి సమీక్ష
- ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లను పరిశీలించిన అనిత
- భద్రతా ఏర్పాట్లు, వసతి సౌకర్యాలపై అధికారులతో చర్చ
- శాఖలు సమన్వయంతో పనిచేయాలని హోంమంత్రి ఆదేశం
- భక్తుల సౌకర్యార్థం సైన్ బోర్డులపై దృష్టి పెట్టాలని ఆదేశం

శ్రీకాళహస్తి (చైతన్య రథం): భక్తుల సౌకర్యమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో అప్రమత్తంగా వ్యవహరించాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శ్రీకాళహస్తి క్షేత్రంలో ఆలయ సిబ్బంది, వివిధ శాఖల అధికార్లతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో చురుగ్గా జరుగుతున్న శివరాత్రి ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ధూర్జటి కళా ప్రాంగణం సహా రాజగోపురాన్ని ఆనుకొని ఉన్న స్థలంలో వేదిక ఏర్పాట్లను పరిశీలించిన అనిత.. భక్తులు అధికంగా తరలిరానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు, వసతి సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. శ్రీకాళహస్తికి వచ్చి స్వామిని దర్శించుకునే ఆడపడచులకు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పసుపు కుంకుమలు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. స్వామిని దర్శించుకుని ఆశీర్వాదం పొందిన అనంతరం భక్తులు రాష్ట్ర ప్రభుత్వాన్నీ ఆశీర్వదించి వెళ్లాలని అనిత కోరారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులకు సౌకర్యంగా ఉండేలా సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అంబులెన్స్, ఫైర్, మెడికల్ ఫస్ట్ ఎయిడ్ కిట్స్‌వంటి అత్యవసర సేవలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అప్రమత్తంగా ఉంచాలన్న హోంమంత్రి.. పోలీసులు, ఫైర్, ట్రాఫిక్ సిబ్బంది సహా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లలో జాగ్రత్త వహించాలన్నారు. సామాన్య భక్తులు సంతోషంగా స్వామిని దర్శించుకునేలా ఉచిత దర్శనాల ఏర్పాటు చేయాలని, వీఐపీ పాస్‌లు స్వామిని దర్శించుకున్న అనంతరం తిరిగి తీసుకుంటామని అన్నారు. ఎక్కువమందికి దర్శన భాగ్యం కలిగించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యంగా అనిత వివరించారు. రథోత్సవం సందర్భంగా భోజనాల సమయంలో అందరూ పరిశుభ్రత పాటించాలని మంత్రి అనిత సూచించారు. తొలుత దక్షిణ కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో స్వయంభువుగా వెలసిన మహాశివుడ్ని హోంమంత్రి అనిత దర్శించుకున్నారు. మంత్రి అనితకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆలయ అధికారుల ఘన స్వాగతం పలికారు. అక్కడినుంచి కాణిపాకం వినాయకుడిని దర్శించుకున్న హోంమంత్రి అనిత.. సమీక్ష అనంతరం మీడియాతో ముచ్చటించారు.





# ‘పంచాయతీ’ల ప్రగతే లక్ష్యం





విజయవాడ (చైతన్య రథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి చేరాలని ఎంపీ కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయం వికసిత్ భారత్ సాధించాలంటే గ్రామాభివృద్ధితోనే సాధ్యమని, అలాగే సీఎం చంద్రబాబు లక్ష్యమైన ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్‌ప్రెన్యూర్ రావాలంటే పంచాయతీ ఛాంపియన్స్ అలుపెరుగని కృషి చేయాలని శివనాథ్ (చిన్ని) దిశానిర్దేశం చేశారు.

వికసిత్ పంచాయిత్‌లో భాగంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఎన్‌ఐఆర్‌డి సహకారంతో సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా సమగ్ర గ్రామాభివృద్ధి సాధనకు తీర్చిదిద్దిన 33మంది పంచాయతీ ఛాంపియన్స్‌తో హైదరాబాద్ ఎన్‌ఐఆర్డీపీఆర్‌లో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న పంచాయతీ ఛాంపియన్స్‌కు ఎంపీ కేశినేని, ఎన్‌ఐఆర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ జి నరేంద్రకుమార్ సర్టిఫికేట్లు అందించారు. సమావేశంలో గ్రామాభివృద్ధికి ఎలాంటి ప్రాతిపదిక అనుసరించాలో శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాన్ని పంచాయతీ ఛాంపియన్స్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఇంటికో పారిశ్రామికవేత్తని తయారు చేయటమే ఏపీ సీఎం లక్ష్యమని, అర్హులందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.


యువతకు ఉపాధిమార్గం కల్పించే కేంద్ర పథకాలపై గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు అవగాహన పెంచాలన్నారు. వారందర్నీ చిన్నచిన్న పెట్టుబడులతో ఎక్కువ లాభాలు ఆర్జించే కుటీర పరిశ్రమలు ఏర్పాటుకు ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత పంచాయితీ ఛాంపియన్స్‌పై ఉందన్నారు.

ప్రతి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయటానికి విద్య, ఉపాధి కల్పన, మహిళా సాధికారత, గ్రామీణ విద్య, ఆరోగ్యంపై దృష్టి, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించడం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నిర్వహణ, స్వచ్ఛ గ్రామ, హరిత గ్రామ అభివృద్ధి, డిజిటల్ సేవల ద్వారా పంచాయతీ పరిపాలన, ఫ్రెండ్లీ విమెన్, గ్రౌండ్ వాటర్ స్టోరేజ్ కల్పనకు పెద్దపీట వేస్తూ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధును సమన్వయం చేసుకుంటూ పనిచేయాల్సి ఉంటుందని దిశానిర్దేశం చేశారు.

విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని 295 గ్రామాల్లో సాధించే అభివృద్ధి దేశానికి రోల్ మోడల్‌గా నిలవాలన్నారు. పలు ఎన్జీవోలతో కలిసి నాలుగు నియోజకవర్గాల్లో శానిటరీ నాప్కిన్స్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకే పంపిణీ చేసేందుకు ఏర్పాటు జరుగుతున్నట్టు తెలిపారు. సీఎం చంద్రబాబు నిర్దేశించిన జీడీపీ లక్ష్యం 15శాతం వృద్ధి సాధించటానికి కృషి చేయాలన్నారు. శిక్షణ ద్వారా పెంచుకున్న అవగాహనతో గ్రామాలకు కావలసిన సౌకర్యాలు, వనరులపై నివేదికలు తయారు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉన్నతాధికార్లు, శిక్షకులు, పలువురు కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు.

చైతన్యరథం

# భయపెడుతున్న జీబీఎస్!



## గుంటూరులో చికిత్స పొందుతూ మహిళ మృతి - ఆందోళన వలదన్న మంత్రి డోలా

గుంటూరు (చైతన్య రథం): ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన కమలమ్మ గులియన్-బారీ సింద్రోమ్ (జీబీఎస్)తో గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. తీవ్ర జ్వరం, కాళ్లు చచ్చుపడి పోవడంతో కొన్ని రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న బాధితురాలు ఇవాళ సాయంత్రం కన్నుమూసింది. కమలమ్మ మృతిని గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ యశస్వి ధ్రువీకరించారు. అరుదుగా లక్షమందిలో ఒకరిద్దరికే వచ్చే జీబీఎస్ అనే నరాల సంబంధిత వ్యాధి కేసులు ఏపీలో ఇటీవల ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోంది. గుంటూరు ప్రభుత్వాసుపత్రికి (జీజీహెచ్) ఈనెల 11న ఒక్కరోజే ఏడు కేసులు వచ్చాయి. ఏలూరు, ప్రకాశం, పల్నాడు జిల్లాలనుంచి నలుగురు, గుంటూరు చుట్టుపక్కల ప్రాంతాలనుంచి ముగ్గురు ఈ వ్యాధి లక్షణాలతో ఆస్పత్రిలో చేరారు. వారిలో ఇద్దరు వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు. అదేవ్యాధితో కాకినాడలో ఇటీవల ఇద్దరు చేరారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఈ వ్యాధితో 17మంది చికిత్స పొందుతున్నారు. ఇది అంటువ్యాధి కాకపోయినా... అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇది ఒకరకంగా పక్షవాతంలాంటిదే. చాలావరకు ఇతరత్రా ఇన్ఫెక్షన్లు వచ్చిన వారికే మొదలవుతుంది. వ్యాధి తీవ్రమైతే కండరాలు చచ్చుబడతాయి. వ్యాధి లక్షణాల్ని సకాలంలో గుర్తించి చికిత్స పొందితే ప్రమాదకరం కాకముందే నయం చేయవచ్చు. ముఖ్యంగా కలుషితమైన నీరు, ఆహారం ద్వారా ఇది వ్యాపిస్తుంది. పెద్దవారికే వచ్చే ఈ వ్యాధి.. ఇప్పుడు పిల్లలు, శిశువులకూ సోకడం ఆందోళన కలిగిస్తోంది.

### ప్రాణాంతకం కాదు గానీ..

ఈ వ్యాధి ప్రాణాంతకం కాకపోయినా... సకాలంలో గుర్తించి చికిత్స పొందకపోతే ప్రమాదం సంభవిస్తుంది. ఇతర ఇన్ఫెక్షన్లు వచ్చినా, కలుషితమైన నీరు, ఆహారం తీసుకున్నా, పెద్ద ఆపరేషన్లు చేయించుకున్నా ఈ వ్యాధి సోకే అవకాశాలున్నాయి. దీన్ని ముందుగా నిరోధించలేం. కాళు ్లు, చేతుల్లో బలహీనత కనిపిస్తే.. కొద్దివారాల ముందు విరేచనాలు, కడుపునొప్పి ఉన్నాయా అనేది చూడాలి. జీబీఎస్ లక్షణాలున్నాయని అనుమానిస్తే వెంటనే ఆసుపత్రిలో చేర్పించాలి. నర్వ్ కండక్షన్, ఎలక్ట్రోమయోగ్రఫీ, సీఎస్ఎఫ్, ఎంఆర్ఐవంటి పరీక్షల ద్వారా... వ్యాధిని వైద్యులు నిర్ధారిస్తారు.

### వ్యాధి లక్షణాలు

వేళ్లు, మడమలు, మణికట్టువంటి చోట్ల సూదులతో పొడుస్తున్నట్టు అనిపించడం. కాళ్లలో మొదలైన బలహీనత పైకి విస్తరించడం, కాళ్ల నొప్పులు. కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు, మంటగా అనిపించడం, సరిగ్గా నడవలేకపోవడం, తూలడం, మెట్లు ఎక్కలేకపోవడం. నోరు వంకరపోవడం, మాట్లాడడం, నమలడం, మింగడంలో ఇబ్బంది. మెడ నిలబడకపోవడం, ముఖ కండరాల్లో కదలిక లేకపోవడం. ఒకటికి రెండు దృశ్యాలు కనిపించడం. కళ్లు కదిలించలేకపోవడం, పూర్తిగా మూయలేకపోవడం, వ్యాధి తీవ్రమైతే శ్వాస తీసుకోవడంలోనూ ఇబ్బంది అవుతుంది. వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందించాలి. కొందరిలో గుండె వేగం అస్తవ్యస్తమవడం, రక్తపోటులో హెచ్చుతగ్గులు సంభవిస్తాయి. కొందరిలో అరుదుగా విపరీతంగా చెమటలు పడతాయి.

### నివారణ చర్యలు ఇవీ..

కాచి, వడబోసిన నీళ్లను తాగాలి. కూరగాయలు, పళ్లు ఒకటికి రెండుసార్లు శుభ్రంగా కడిగాకే వాడాలి. మాంసంలాంటి పదార్థాల్ని 75 డిగ్రీల సెంటీగ్రేడ్ వద్ద పూర్తిగా ఉడికేలా వండుకోవాలి. పచ్చిగుడ్లు తినకూడదు. చేపలు, రొయ్యలు, పీతలనూ పూర్తిగా ఉడికించి తినాలి. వంట చేసేటప్పుడు, భోజనం చేసేముందు, మలవిసర్జన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. మాంసం పదార్థాల్ని కడిగిన, కోసినచోట వేడినీటితో శుభ్రం చేయాలి.

### ఆందోళన వద్దు: మంత్రి డోలా

ప్రకాశం జిల్లా అలసందలపల్లికి చెందిన కమలమ్మ గులియన్-బారీ సింద్రోమ్ ఆదివారం మృతి చెందింది. ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేస్వామి స్పందించారు. జీబీఎస్ వ్యాధిపట్ల ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. “జీబీఎస్ అంటువ్యాధి కాదు. వ్యాధికి అన్ని ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉన్నాయి. ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉంటే డాక్టర్లు వెంటనే వైద్యం అందించాలి. దీనిపై ఇప్పటికే సీఎం సమీక్షించారు. ప్రజారోగ్య సంరక్షణ కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. వ్యాధిపట్ల ప్రజల్లోవున్న అపోహలు తొలగించాలి” అని మంత్రి ఆదేశించారు.

# ఆప్యాయంగా పలకరిస్తూ.. సమస్యలను పరిష్కరిస్తూ..

## కాట్రేనిపాడు, గొల్లగూడెంలో మంత్రి కొలుసు పర్యటన



ముసునూరు (చైతన్య రథం): కాట్రేనిపాడు గ్రామంలో ఆదివారం ఉదయం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి గ్రామంలోని ప్రతీవారిని ఆప్యాయంగా పలకరించి, వారు చెప్పే సమస్యలను సావధానంగా ఆలకించి, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. ఆదివారం గ్రామంలోని కొంతమంది వృద్ధులు తాము పేదరికంలో ఉన్నామని, తనకు సొంత ఇల్లు లేదని, తనకు ఇల్లు మంజూరు చేయాలనీ కోరారు. తక్షణమే పరిశీలించి ఇంటిస్థలం మంజూరు చేయాలని రెవిన్యూ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు తమకు గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో పేదలకు స్థలాలు మంజూరు చేశారని, వాటిల్లో కొంతమంది ఇళ్ళు నిర్మించుకున్నారని, కొంతమంది ఇల్లు ప్రారంభదశలో ఉండగా, తదనంతరం వచ్చిన వైసీపీ నేతలు ఇళ్లకు బిల్లులు చెల్లించలేదని, ప్రారంభదశలో ఉన్న ఇళ్లనూ పూర్తి చేయనివ్వలేదన్నారు. తమ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ సమస్య రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉందని, తాను సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లగా, సదరు బిల్లులు చెల్లింపులకు, ప్రారంభ దశలోవున్న ఇళ్లకు కొత్త ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. గ్రామంలో సొంత ఇల్లులేని పేదల వివరాలు తనకు సమర్పించాలన్నారు. 2025, మార్చి తరవాత కేంద్రం పేదల ఇళ్ల యూనిట్ కాస్ట్‌ను రూ.4 లక్షలకు పెంచుతుందని, ఆ సమయంలో ఇళ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.

గ్రామలో గొల్లగూడెంలో కమ్యూనిటీ హాలు నిర్మించాలని కోరగా రూ.20 లక్షలతో త్వరలో యాదవులు బజారులో మంచి కమ్యూనిటీ హాలు నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. మరికొంతమంది పెద్ద చెరువు పూడికలు తీయమని అడగగా తక్షణమే పూడిక పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారిని ఆదేశించారు. గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా పాడైందని, మరమ్మత్తులు చేపట్టాలని కోరడంతో తక్షణమే రూ.40 లక్షల నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సంబధిత అధికారిని ఆదేశించారు.

పింఛను రావడం లేదంటూ కొందరు వృద్ధులు మంత్రి దృష్టికి తేవడంతో.. అర్హులందరికీ పింఛను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కూటమి భాగస్వామ్యపక్ష నేతలు పాల్గొన్నారు.





# ఎవరి వాటా ఎంత?

## కల్తీ నెయ్యి వ్యవహారంపై మూడోరోజు సిట్



తిరుపతి (చైతన్య రథం): తితిదే లడ్డూ తయారీకి నెయ్యి సరఫరా టెండర్ దక్కించుకున్న ఏఆర్ డెయిరీ, వైష్ణవీ డెయిరీ వేదికగా నెయ్యి ట్యాంకర్లు పంపిన బోలేబాబా డెయిరీల మధ్య ఒప్పందం ఎప్పుడు కుదిరింది? ఎలా కుదిరింది? మరింత ఆదాయం కోసం కల్తీకి పాల్పడింది ఎవరెవరు? ఎంతెంత వాటా తీసుకున్నారనే ప్రశ్నలను సిట్ సంధించింది. కస్టడీకి తీసుకున్న ఏఆర్ డెయిరీ ఎండీ రాజు రాజశేఖరన్, బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్, పొమిల్ జైన్, వైష్ణవి డెయిరీ సీఈవో అపూర్వ చావడాలను మూడోరోజు తిరుపతిలోని సిట్ తాత్కాలిక కార్యాలయంలో విచారించారు. నిందితులను కస్టడీకి తీసుకొని 48 గంటలు పూర్తికావడంతో రుయా ఆస్పత్రిలో ఆదివారం మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్తపోటు, మధుమేహం అదుపులో ఉందని, ఆరోగ్యం నిలకడగా ఉందని పరీక్షలు నిర్వహించిన వైద్యులు తెలిపారు. రాజు రాజశేఖరన్ మాత్రం గుండె సంబంధిత మందుల వాడకం కొనసాగించాలని వైద్యులు సూచించారు.

ఆస్పత్రినుంచి సిట్ కార్యాలయానికి తీసుకొచ్చిన నలుగురిని మొదట వేర్వేరుగా విచారించిన అధికారులు అనంతరం అందరినీ కలిపి విచారించారు. రెండు రోజులుగా జవాబులు ఇవ్వని ప్రశ్నలను మరోసారి అడిగారు. స్వచ్ఛమైన.. సరిపడేంత నెయ్యి తితిదేకు సరఫరా చేసే సామర్థ్యంలేని ఏఆర్ డెయిరీ తక్కువ ధర కోట్ చేస్తే.. సామర్థ్య పరిశీలన లేకుండా అప్పగించడంలో ఎవరి పాత్ర ఉందని ప్రశ్నించినట్టు తెలుస్తోంది. 2019లో బోలేబాబా ఆర్గానిక్ డెయిరీ తితిదేకి నెయ్యి సరఫరా టెండర్ దక్కించుకున్నా.... డైరీ సామర్థ్యం లేదని తితిదే కొనుగోలు కమిటీ నిర్ధారణతో టెండర్ రద్దు చేశారు. దీంతో ఆ డెయిరీకి సంబంధించిన విపిన్ జైన్, పొమిల్ జైన్ శ్రీకాళహస్తి సమీపంలోని పెనుబాక వైష్ణవి డెయిరీ డైరెక్టర్లుగా చేరి తమ నెయ్యిని తితిదేకు సరఫరా చేసేందుకు పన్నిన కుట్రల గురించి సిట్ అధికారులు ఆరా తీశారు.

### చింతలపూడి ఎత్తిపోతల పథకంతోనే

# సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి
- మంత్రి పార్థసారథి, ఎంపీ మహేష్ నూజివీడు పర్యటన

నూజివీడు, (చైతన్యరథం): చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణంతోనే సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. హౌసింగ్, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి ఎంపీ మహేష్ కుమార్ ఆదివారం నూజివీడు నియోజకవర్గంలో పర్యటించారు. నూజివీడు మండలం కాట్రేనిపాడులో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఆర్ బాలకృష్ణ పుట్టినరోజు వేడుకల్లో మంత్రి పార్థసారథితో కలిసి ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి బాలకృష్ణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రైతుల విజ్ఞప్తి మేరకు కాట్రేనిపాడు సమీపంలో అసంపూర్తిగా ఉన్న ఎన్ఎస్పీ మడిచర్ల మేజర్ పరిధిలోని మైనర్ కాలువను మంత్రి పార్థసారధితో కలిసి పరిశీలించారు. మైనర్ కాలువను 300 మీటర్ల మేర తవ్వకుండా 30 ఏళ్లకు పైగా ఇద్దరు రైతులు అడ్డుకుంటున్నారని, తద్వారా దిగువన 9 గ్రామాల పరిధిలోని వ్యవసాయ భూములకు సాగర్ జలాలు సరఫరా జరగకపోవడంతో పంట నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్, మంత్రి పార్థసారథి రెవెన్యూ, ఎన్ఎస్పీ అధికారులతో మాట్లాడారు. ఇన్నేళ్లుగా మైనర్ కాలువ తవ్వకానికి అవరోధంగా ఉన్న పరిస్థితులపై సాధ్యమైనంత త్వరగా నివేదిక సమర్పించాలని ఎంపీ మహేష్ కుమార్, మంత్రి పార్థసారథి అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం విషయంలో గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం వహించిన నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం సాగునీటి కోసం రైతులు అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొందని ఎంపీ ఆరోపించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ఈ పథకం నిర్మాణం పూర్తి చేయడం ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలో సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఎంపీ పేర్కొన్నారు. న్యాయపరమైన అడ్డంకులు తొలగిన మరుక్షణం చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ వెల్లడించారు.



మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. కనీసం సాగర్ కాలువల మరమ్మతులను గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం విస్మరించడంతో ముళ్ళపొదలు, తుప్పలు పెరిగి నీటి ప్రవాహానికి ఆటంకంగా మారిందని హౌసింగ్, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆరోపించారు. సాగర్ కాలువల మరమ్మతులు చేపట్టేందుకు తక్షణం అంచనాల రూపొందించి ప్రభుత్వానికి సమర్పించడానికి నివేదిక సిద్ధం చేయాలని మంత్రి పార్థసారథి అధికారులను ఆదేశించారు. కాట్రేనిపాడు సమీపంలోని మైనర్ కాలువ సమస్య పరిష్కారానికి ఎంపీ మహేష్ కుమార్‌తో కలిసి తన వంతు కృషి చేస్తానని మంత్రి పార్థసారథి రైతులకు హామీ ఇచ్చారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణ విషయంలో గత వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును మంత్రి పార్థసారథి తప్పుబట్టారు.

ఈ పథకం నిర్మాణం పూర్తి చేయడం ద్వారా సాగునీటి సమస్యకు పరిష్కారం చూపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. అనంతరం ఎంపీ మహేష్ కుమార్ తో కలిసి మంత్రి పార్థసారథి వేల్పుచర్లలో జరిగిన శ్రీ అంకమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇరువురు నేతలు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఎంపీ మహేష్ కుమార్, మంత్రి పార్థసారథికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎన్ఎస్పీ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, నాయకులు దేవినేని డలరాం, అట్లూరి రమేష్, సత్యనారాయణ (నాని), గద్దల సుహాసిని మోహనరావు, సూర్యదేవర శ్రీనివాసరావు, బొమ్మకంటి శ్యామలరావు, మడిపాటి సాంబయ్య, రాపర్ల ప్రతాప్, గూడపాటి అజయ్ కుమార్, పిన్నిబోయిన మంగేశ్వరరావు, మొక్కపాటి బుజ్జి, ముసునూరి రాజా, కొల్లి గంగారం, కొండేటి బాబి, ఈదర ఏసుపాదం, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు

**ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖరంను గెలిపించాలని కోరుతూ మంత్రి నిమ్మల**



పాలకొల్లు, (చైతన్యరథం): ఆనాడు టిడిపి ప్రభుత్వంలో లక్షా డబై వేల ఓ ముఖ్య మంత్రి చంద్రబాబు దేనని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నేడు మళ్ళీ కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయబోతున్నామని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో నిరుద్యోగ యువతీ యువకులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నట్లు వెల్లడించారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, టిడిపి పాలకొల్లు నియోజకవర్గం పరిశీలకుడు పెచ్చెట్టి చంద్రమౌళి, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మురళీకృష్ణ రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు. స్థానిక బి ఆర్ ఎం వి ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న ధర్మారావు ఫౌండేషన్ ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్లో నిరుద్యోగ యువతీ యువకులను కలిసి రాష్ట్ర భవిష్యత్తుతో పాటు అభివృద్ధి సంక్షేమం కోసం రాజశేఖర్‌ను విజయానికి ఒకటో ప్రాధాన్యత ఓటు వేయాలని మంత్రి రామానాయుడు, ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరంలు అభ్యర్థించారు. కరపత్రాలను ప్రతి ఒక్కరికి అందజేశారు. అంతకు ముందు మంత్రి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి రామానాయుడు జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి రాజశేఖర్‌ను వందకు వందశాతం ఏకపక్షంగా గెలిపించుకునేందుకు పట్టభద్రులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గత జగన్ ఐదేళ్ల పాలన నియంతృత్వ, కక్ష సాధింపు, వేధింపులు, విధ్వంసం , అరాచకం, ఇసుక, లిక్కర్, గనులు, విలువైన భూములు , మాఫియాతో సాగిందని, నేటి చంద్రబాబు ఎనిమిది నెలల పాలన అభివృద్ధి సంక్షేమం దిశగా పరుగులు పెడుతుందని విశ్లేషించుకొని అర్థం చేసుకున్నారన్నారు. రాష్ట్రం కష్ట కాలం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎక్కడ రాజీ పడకుండా అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు అందించాలని ఉద్దేశంతో మోడీ అండతో చంద్రబాబు, పవన్, లోకేష్ లు ముందుకు వెళ్తున్నారు అన్నారు. నాటి ప్రభుత్వంలో ప్రజలు బయటికి రావాలంటేనే భయపడేవారని నేడు ఆనందంగా సంతోషంగా స్వేచ్ఛగా వస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించినట్లుగానే శాసనమండలి లోను మెజార్టీ ఉండేలా కూటమి బలపరిచిన ఎమ్మెల్సీలను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగన్ అరాచక, దుర్మార్గపు పాలనకు విసిగెత్తిన అన్ని వర్గాల ప్రజలు 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా బుద్ధి చెప్పారని మంత్రి రామానాయుడు తెలిపారు. సమావేశంలో నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కోడి విజయభాస్కర్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, మామిడి శెట్టి పెద్దిరాజు, మహమ్మద్ జానీ, జక్కంపూడి కుమార్, బోనం నాని, కర్నేన గౌరు నాయుడు, కడలి గోపి, పీతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 14 కోట్లతో దమయ్యపర్తి కాల్వ మరమ్మతులు

**- సాగునీటి పనులకు పైసా విదల్చని వైసీపీ సర్కారు: మంత్రి నిమ్మల ధ్వజం**





పాలకొల్లు, (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పాలకొల్లు లోని దమయ్యపర్తి మురుగు డ్రైన్ పనులకు అర్ధ రూపాయి గాని, సిమెంట్ పని గానీ నోచుకోలేదని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన పాలకొల్లులో రూ 14 కోట్లతో చేపట్టనున్న దమయ్యపర్తి మురుగు డ్రైన్ పనులను ఆదివారం పరిశీలించారు. డ్రైన్ గట్టు వెంబడి దాదాపు కిలోమీటరు పొడవునా సంబంధిత శాఖ అధికారులు, కూటమి నాయకులు తో కలిసి నడిచి డ్రైన్ దుస్థితిని చూశారు. త్వరలో చేపట్టబోయే పనులను సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి సూచనలు సలహాలు ఇచ్చారు. పనులు మొదలుపెట్టేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు పాత్రికేయులతో మాట్లాడారు. పాలకొల్లు పట్టణంలో పది పన్నెండు వార్డులకు సంబంధించిన ఈ డ్రైన్ పూర్తిగా పూడిక పోవడంతో చిన్నపాటి వర్షం వచ్చిన ఆయా వార్డులు జలాశయాలుగా మారిపోతాయన్నారు. వర్షం నీరు ఇళ్లలోకి చేరుతుందన్నారు. ఈ ప్రాంతాల ప్రజలు అనుభవిస్తున్న అవస్థలను తొలగించాలనే ఉద్దేశంతో గత టీడీపీ ప్రభుత్వంలో ప్రక్షాళన పనులు చేపట్టామన్నారు. అప్పట్లో 7.40 కోట్లు మంజూరు కాగా 70 లక్షల వరకు కొంతమేర పనులు జరిగాయన్నారు. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ పనులు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్లలో కొత్త పనులు మాట అటు నుంచి ఉన్న నిధులను ఖర్చు చేయకపోవడం వలన వెనక్కి వెళ్లిపోయాయని మంత్రి రామానాయుడు తెలిపారు. దీనివల్ల జరిగిన పనులు కూడా విధ్వంసానికి గురయ్యాయని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో పనులు వేగవంతంగా జరిగేందుకు సంబంధిత ఏజెన్సీకి నిర్మాణ మెటీరియల్‌ను ఇప్పించడం జరిగిందన్నారు. అప్పట్లో ఈ పనులు వేగవంతంగా జరిగేందుకు తాను కృషి చేస్తుంటే వైసీపీ నాయకులు మాత్రం నిలిచిపోయే విధంగా అడ్డంకులు సృష్టించారని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ ఇన్చార్జిలుగా వ్యవహరించిన వారు ధమయ్యపర్తి మురుగు డ్రైన్‌ను ఎందుకు పట్టించుకోలేకపోయారన్నారు. వైసీపీ నాయకులకు ప్రజా సమస్యల అవసరం లేదని కేవలం అధికారం అనుభవించడానికి తాపత్రయమని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి మంత్రిగా ఉన్నప్పటికీ ఎమ్మెల్యేగా మీరు ఆశీర్వదించినందున ఈ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన గౌర్నాయుడు, ధనాని శ్రీరామ్ మూర్తి, జక్కంపూడి కుమార్, బిట్ట లక్ష్మీనారాయణ, విన్నకోట గోపి, మల్లంపల్లి పకీర్ బాబు, చినిమిల్లి గణపతి, బిర్దుకోట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలి ఎన్నికల్లో రికార్డు మెజార్టీ సాధించాలి

- అణచివేత నుండి రాష్ట్రాన్ని కాపడుకునేలా ఫలితాలుండాలి
- జగన్ రెడ్డి విధ్వంసం నుండి రాష్ట్రానికి స్వేచ్ఛను శాశ్వతం చేద్దాం
- రాష్ట్రాన్ని ఉద్యోగ, ఉపాధికి కేంద్రంగా మలచుకుందాం
- ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్




మచిలీపట్నం, (చైతన్యరథం): శాసన మండలి ఎన్నికల్లో విజయం గెలుపు ఎప్పుడో తేలిపోయింది. కానీ కృష్ణా జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా మెజారిటీని సాధించాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నం ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రాడ్యుయేట్‌ను కలుద్దామన్నారు. తన ఓటు కూటమి అభ్యర్థికి వేసేలా ఒప్పిద్దాం అన్నారు. గత ఐదేళ్లు అణచివేత అవహేళనలతో రాష్ట్ర ప్రతిష్టను జగన్మోహన్ రెడ్డి దిగజార్చాడు ఇప్పుడిప్పుడే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం అమరావతి లాంటి భారీ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్న దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గతంలో పోలవరం ప్రాజెక్టును ఎత్తిపోతల ప్రాజెక్టుగా మార్చారన్నారు. అమరావతిపై కుల ద్వేషం రుద్ది భూస్థాపితం చేసేందుకు కుట్రలు పన్నారు. పట్టిసీమ ప్రాజెక్టు ను వ్యతిరేకించి ఇబ్బందులకు గురి చేశారన్నారు. పట్టిసీమ లేకుంటే కృష్ణా జిల్లా పరిస్థితి ఏంటో అందరూ ఆలోచించాలి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పోలవరం ప్రాజెక్టుకు అమరావతికి కేంద్రం నిధులు ఇచ్చిందన్నారు. రెండు లక్షల కోట్ల పెట్టుబడులు ప్రధాని నరేంద్ర మోడీ వచ్చి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో గత ఐదేళ్లు జరిగిన విధ్వంసాన్ని గత 8 నెలలలో జరిగిన అభివృద్ధిని యువతకు వివరించాలని పిలుపునిచ్చారు. గెలుపు ఎప్పుడో ఫిక్స్ అయిపోయింది. ఇప్పుడు మన దృష్టి మెజారిటీ పైనే. ఎన్నికల్లో మనం ఇచ్చే మెజారిటీ వైసీపీ నాయకుడు ప్రజల్లోకి రావాలంటేనే భయపడేలా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కర్మ ఎవరిని వదలదని ఇప్పుడిప్పుడే వైసీపీ నాయకులకు స్పష్టమవుతుందన్నారు. దాడి చేసి బాధితుడి పైన కేసులు పెట్టిన దుర్మార్గమైన పరిస్థితులకు మూల్యం చెల్లించుకోక తప్పదని వైసీపీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. దాడిపై ఫిర్యాదు చేస్తే ఫిర్యాదు చేసిన వ్యక్తి పైన కేసు పెట్టడం, కిడ్నాప్ చేయడం, బెదిరింపులకు పాల్పడడం వారి దుర్మార్గాలకు నిదర్శనమన్నారు. తప్పు మీద తప్పుచేసి చంద్రబాబును దూషించడానికి వైసీపీ నేతలు సిగ్గుపడాలన్నారు. బందర్లో బియ్యం దొంగ, గుడివాడలో గుట్కా పాండు చట్టం వదిలిపెట్టదని గుర్తుంచుకోవాలన్నారు. ఈ భూమండలంలో ఎక్కడ దాక్కున్నా చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యమని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్ గారు, యార్లగడ్డ వెంకట్రావు గారు, వెనిగంట్ల రాము, మండలి రాజా, కొనకల్ల జగన్నాథ రావు, బూరగడ్డ వేదవ్యాస్, శ్రీనివాస్ రెడ్డి, స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, స్వర్ణలత, గోపీచంద్, బయోడస్ట్ చైర్మన్ విజయకుమార్, బీజేపీ నేత శ్రీరామ్ కొండలరావు, గొట్టిపాటి రామకృష్ణ, వీరంకి గురుమూర్తి, శంకర్ బాబు పాల్గొన్నారు.

# ఆలపాటిని గెలిపించండి

- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు








పెడన, (చైతన్యరథం) : కృష్ణా జిల్లా పెడన నియోజవర్గం కృత్తివెన్ను మండలం చిన్న పాండ్రేఖ గ్రామంలో గుంటూరు కృష్ణా ఉమ్మడి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంటికీ వెళ్లి ప్రచారంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, పెడన నియోజవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ నియోజవర్గ పరిశీలకులు గొట్టుముక్కల రఘురామరాజు, మండల పార్టీ అధ్యక్షులు మడుగు తులసి రావు బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ పడవల ఏడుకొండలు జనసేన మండల్ పార్టీ అధ్యక్షులు పాశం నాగమల్లేశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ నాగిడి చెన్నకేశవరావు భూత్ ఇన్చార్జెస్ మోకా రామకృష్ణ బెజవాడ జనార్ధన్ ఇతర మండల నాయకులందరూ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

**వినుకొండలో..**

ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కోరారు. వినుకొండ పట్టణంలోని గంగినేని ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఆత్మీయ సమావేశానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర అభివృద్ధికి ఆచూకీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అని, కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి అందుకు నిదర్శనం అని అన్నారు. కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చీఫ్‌విప్ కోరారు. సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానానికి వేమిరెడ్డి దంపతుల భారీ విరాళం

**సద్వినియోగం చేయాలని ఆలయ అర్చకులకు సూచన**



నెల్లూరు, (చైతన్యరథం): పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీడీడీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. సీతారామపురం మండలంలోని శ్రీ ఇష్ట కామేశ్వరీదేవి సమేత ఘటిక సిద్ధేశ్వరస్వామి వారి ఆలయంలో నిత్యాన్నదానానికి రూ. 5 లక్షల విరాళం అందించారు. నెల్లూరు నగరంలోని తమ నివాసంలో ఆదివారం ఆలయ అర్చకులు చిన్నకాశయ్య, సుబ్బరాయుడు.. వేమిరెడ్డి దంపతులను శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్యాన్నదానానికి వేమిరెడ్డి దంపతులు రూ.5 లక్షల విరాళం అందజేశారు. ఏటా శివరాత్రి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు వేమిరెడ్డి దంపతులు వసతులు కల్పిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం 2017లోనే వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమృతధార వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. వాటర్ ప్లాంట్ ఇప్పటికీ నిరంతరాయంగా పనిచేస్తోంది. ఈ సందర్భంగా వేమిరెడ్డి సహాయంపై అర్చకులు హర్షం వ్యక్తం చేశారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వేమిరెడ్డి దంపతులు సూచించారు.

# టీడీపీలోకి భారీగా చేరికలు

***సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదరులు***



నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 30వ డివిజన్ శ్రామిక నగర్‌కు చెందిన షేక్ అహ్మద్, షేక్ ఖాదర్ భాషా, మిత్రబృందం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీలో కష్టం చేసిన నాయకులను, కార్యకర్తలను ఎప్పుడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం మరచిపోదని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరం కలసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తాను తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఎప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, ఏఎంసీ మాజీ చైర్మన్ కూకటి హరిబాబు యాదవ్,డివిజన్ ఇంచార్జ్ ఆషిక్ అలీఖాన్,టీడీపీ నాయకులు యానాదయ్య, ఓబుల్ రాజు, విగ్నేశ్వరరావు, జమీర్, అబీదా సుల్తానా, అఫీజ్, చాణక్యపురి మస్తాన్, సుబ్బరాయుడు, నజీర్ కాజా, రాజేష్, బంగారు రమణయ్య, కాసిమ్, ఢిల్లీబాబు, శేషయ్య, అయ్యప్ప, తేజ, వంశీ, మస్తానయ్య, రసూల్, హమీద్, అనిల్, ఖాదర్ ఖాన్, అమీద్, ముజీబ్, ఆరిఫా, రుక్మిణి, లత, పద్మమ్మ, భవానీ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజాను గెలిపించాలి

**ఓటర్ల ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసిన నాయకులు, కార్యకర్తలు**



మంగళగిరి, (చైతన్యరథం): పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మద్దతుగా టీడీపీ నాయకులు ఆదివారం మంగళగిరిలోని 5,6, వార్డుల్లో కూటమి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓట్లు, కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ బీజేపీ అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, తెలుగుదేశం పార్టీ ఐదవ వార్డు అధ్యక్షుడు జొన్నాదుల రామాంజనేయులు, ఆరవ వార్డు ప్రధాన కార్యదర్శి తాడి బోయిన వెంకటేశ్వరరావు, రాష్ట్ర సాధికార కృష్ణ బలిజ సభ్యుడు అన్నం నాగబాబు, గుంటూరు పార్లమెంటరీ పద్మశాలి సాధికార సమితి సభ్యుడు జొన్నాదుల బాలకృష్ణ, నియోజకవర్గ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి గోసాల రాఘవ, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు పట్టణ బీజేపీ నాయకులు కోవిలాకార్ రాకేష్, జి రవికుమార్, పొట్టబత్తుల నరసింహారావు, కోటి దుర్గ నాయక్, జనసేన నాయకులు నిడిగంటి స్టీఫెన్, తోట శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

## పాల్గొన్న హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, మంత్రి నారాయణ



నెల్లూరు, (చైతన్యరథం): బండారు ఈశ్వరమ్మ పొదుపు గ్రూపు సౌజన్యంతో జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని పప్పుల వీధిలోని సత్రంబడి (యడ్లపల్లి వెంకటేశ్వర్లు నగరపాలక ఉన్నత పాఠశాల) ఆవరణలో ఏర్పాటు చేసిన పూలే దంపతుల విగ్రహాలను హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆర్డీవో అనూష, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, బీసీ సంఘ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు, పొదుపు గ్రూపు సభ్యులు పాఠశాల విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికి గవర్నర్ దత్తాత్రేయను, మంత్రి నారాయణను సత్కరించారు. దేశంలో మొట్టమొదటిసారిగా మహిళలు చదువుకోవాలని సంకల్పించిన ఆదర్శమూర్తులు పూలే దంపతులని మంత్రి నారాయణ నివాళులు అర్పించారు.

పూలే దంపతుల విగ్రహాలను మున్సిపల్ పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సామాజిక సమానత్వానికి పూలే దంపతులు ఎనలేని కృషి చేశారన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ పూలే దంపతుల విగ్రహాలను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశానికి ఎనలేని సేవలందించి ఆదర్శంగా నిలిచిన మహాత్మ పూలే రావు సావిత్రిబాయి పూలే దంపతులు చిరస్మరణీయులన్నారు. దేశ ప్రజల ఐకమత్యంతో సామాజిక న్యాయం సాధ్యమన్నారు. వారి ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.

# బీసీల వల్లే భారీ విజయం

- వారి సంక్షేమానికి పెద్దపీట
- అన్ని రంగాలలో ప్రాధాన్యత
- మంత్రి మండిపల్లి



రాయచోటి, (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి పెద్దపెద్ద వేస్తోందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని అజయ్ కన్వెన్షన్ హాల్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహాసభకు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు బీసీల పక్షపాతిగా బీసీల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారన్నారు. గత మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు సీఎంగా ఉన్నప్పుడు బీసీల అభివృద్ధికి ఎంతో కృషి జరిగిందన్నారు. బీసీల సహాయ సహకారాల వల్ల కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాలలో ఘన విజయం సాధించిందన్నారు. రాబోయే రోజులలో బీసీలకు ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత కల్పించి వారి అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని రాయచోటి నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమంలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. రానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బీసీలను అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీ గర్జన ఏర్పాటు చేసి వారి హక్కులు వారి పోరాటాలకు విశేష కృషి చేశారన్నారు. గత ఐదు సంవత్సరాల పరిపాలన చేసిన వైఎస్ఆర్ ప్రభుత్వం బీసీలకు ఎటువంటి గుర్తింపు ఇవ్వకుండా వారిని వాడుకొని వదిలేసిందన్నారు. నియోజకవర్గంలోని బీసీలు తమ మీద చూపిన అభిమానానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. బీసీల సంక్షేమానికి కృషి చేసే ఇలాంటి ప్రభుత్వం పదికాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గంలోని బీసీ నాయకులు, వివిధ కుల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయకండి

## అధికారులకు మంత్రి మండిపల్లి ఆదేశం



రాయచోటి, (చైతన్యరథం): జిల్లాలోని వివిధ శాఖల అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమానికి వస్తుంటారన్నారు. అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# కరెంటు కొరత లేకుండా చూడండి

## మార్కాపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురం, (చైతన్యరథం): మార్కాపురం ఎమ్మెల్యే శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదివారం పొదిలి పట్టణంలో పర్యటించారు. ముందుగా పొదిలి నగర పంచాయతీలో వార్డులలో చెత్త సేకరణకు ఇటీవల మంజూరైన నూతన ట్రాక్టర్‌ను నగర పంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు స్వయంగా ట్రాక్టర్‌ను నడిపి అందరినీ ఉత్సాహపరిచారు. అనంతరం దర్శి రోడ్‌లో నూతనంగా స్థాపించిన జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం కాటూరివారి పాలెం గ్రామంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో కొత్త ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో కాటూరివారిపాలెం, బుచ్చన్న పాలెం, కొత్తపాలెం,అన్నవరం, పొదిలి పట్టణంలోని రైతులకు గృహ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకం కలగకుండా విద్యుత్తు సరఫరాను సమన్వయం చేయడానికి ట్రాన్స్ఫార్మర్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. త్వరలోనే పొదిలి మండలంలోని ఏలూరులో నూతన సబ్ స్టేషన్ నిర్మాణం జరుగుతుందని తద్వారా విద్యుత్ సరఫరా ఎటువంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యం

- పార్కుల్లో వినియోగానికి వ్యాయామ పరికరాలు
- జిమ్‌ను ప్రారంభించిన మంత్రి నారాయణ



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని 5వ డివిజన్ పరిధిలో ఎస్వీఆర్ పార్కు తోపాటు, 14వ డివిజన్లలో మాగుంట సుబ్బరామిరెడ్డి ఉద్యానవనంలో జిమ్ ఎక్విప్మెంట్‌ను ఆదివారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణకు స్థానిక కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానికులు అభివృద్ధి అంటే నారాయణ నారాయణ అంటే అభివృద్ధి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 100 పార్కుల పునరుద్ధరణకు సంకల్పించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. గత ఐదేళ్లలో పార్కులో ఆట వస్తువులు మూలన పడ్డాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తిరిగి వాటిని పునరుద్ధరిస్తున్నామన్నారు.

30 రోజుల్లోగా జిమ్ పరికరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించామన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో క్రీడ మైదానాల ఆధునీకరణకు చర్యలు చేపట్టామన్నారు. గుంటబడిలో ఉన్న అతిపెద్ద మైదానాన్ని కోటి రూపాయలు నిధులు వెచ్చించి ఆధునీకరిస్తున్నామన్నారు. కొన్ని ఆట స్థలాలలో బాస్కెట్ బాల్, ఫుట్ బాల్ కోర్టులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపల్ పాఠశాలలో స్వచ్ఛభారత్ నిధులు, సీఎస్ఆర్ ఫండ్స్ లేదా కార్పొరేషన్ నిధులతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం కేంద్రం అందించిన నిధులను వెనక్కి పంపిందన్నారు. 165 కోట్ల హడ్కో నిధులతో సంగం బ్యారేజీ వద్ద శుద్ధ త్రాగునీరు, నెల్లూరు నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని తిరిగి పునరుద్ధరిస్తామన్నారు. నెల్లూరు నగరంలో మూడువేల వీధిలైట్లను ఏర్పాటు చేశామన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలతో రాష్ట్ర



ఖజానా ఖాళీ అయిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపార అనుభవంతో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు. రాష్ట్ర ఆర్థికంగా బలపడాలంటే ప్రజల ఆరోగ్యంగా ఉండాలన్నారు. వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు దేశ విదేశాల్లో తీరుతెన్నులను అధ్యయనం చేశామన్నారు. నెల్లూరులో ప్లాంట్ ఏర్పాటుకు ఈనెల 25న టెండర్లు పిలిచామన్నారు. మొదటి విడతగా విశాఖ పట్నం గుంటూరులో ఏర్పాటు చేశామన్నారు.

# భవిష్యత్తును తీర్చిదిద్దుకోండి

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

- మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన.
- హాజరైన 1600 మందికి పైగా అభ్యర్థులు
- 60 ప్రముఖ కంపెనీల రాక
- ఉద్యోగాలకు 305 మంది ఎంపిక....
- షార్ట్ లిస్టులో 390 మంది
- విజేతలను అభినందించిన మాజీమంత్రి రఘునాథరెడ్డి




పుట్టపర్తి, (చైతన్యరథం): జీవితంలో ప్రతి మనిషి తొలి ఉద్యోగం పొందడమనేది ఒక గొప్ప అనుభూతిగా మిగిలిపోతుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలం జగరాజుపల్లి మంగళకర డిగ్రీ కళాశాల లో ఆదివారం పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల వారి సౌజన్యంతో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాకు ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, డీఎస్పీ విజయ్ కుమార్ పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి మంగళకర కళాశాలల ప్రిన్సిపాల్ బిందుజ ప్రిన్సిపాల్ రమేష్ బాబు, జయచంద్రారెడ్డి హాజరయ్యారు.

ముందుగా ఎమ్మెల్యే చే జ్యోతి ప్రజ్వలన గావించారు. జాబ్ మేళాకు పుట్టపర్తి నియోజకవర్గంలోని సుమారు 1600 మందికిపైగా నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు సుమారు 60 ప్రముఖ కంపెనీలు టెక్ మహీంద్రా, విప్రో ,అరవిందో, నోకియా, పేటీఎం, ఫోన్ పే, ఎయిర్టెల్, ఐసిఐసిఐ, జీఎంఆర్, జీజే సొల్యూషన్స్, హీరో కంపెనీతో పాటు ఇతర ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో సుమారు 305 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అయి నియామక పత్రాలు అందుకున్నారు మిగతా 390 మంది షార్ట్ లిస్టుకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఆయా కంపెనీల నుంచి నియామక కాల్ లెటర్లను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి చదవడం ఎంత ముఖ్యమో జీవితంలో ఉద్యోగం పొందడం కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రతి మనిషి తొలి ఉద్యోగం పొందడం జీవితంలో మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని అన్నారు. ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఐదేళ్లలో సుమారు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో తాను స్వయంగా పుట్టపర్తి నియోజకవర్గ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా మెగా జాబ్ మేళా నిర్వహించి వివిధ కంపెనీల్లో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అందుకే పుట్టపర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రతిభావంతులకు ఉద్యోగాలు కల్పించేందుకు సుమారు 60 కంపెనీలు ముందుకు వచ్చాయని ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. భవిష్యత్తులో మన ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగంలోనే కాకుండా ఏఐ రంగంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

అలాంటి నమ్మకం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఉన్నారనే విశ్వాసం రాష్ట్ర ప్రజానీకానికి ఉందన్నారు. వైజాగ్ మరో ఆర్థిక రాజధాని కాకుండా ఐటీ కేంద్రంగా భవిష్యత్ లో నిలుస్తుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగం పొంది తమ కలలను సాకారం చేసుకోవాలని నిరుద్యోగులను కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఎంతో డైనమిక్ యువ ఎమ్మెల్యే అని ఆమె హయాంలో నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి, కార్యక్రమాలు చేస్తూ ఇలా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తో కంపెనీలతో మాట్లాడి వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయనే నమ్మకం తమకు ఉందన్నారు. నియోజకవర్గ నిరుద్యోగ అభ్యర్థులకు ఉపాధి కల్పన ధ్యేయంగా పనిచేస్తున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని రఘునాథ్ రెడ్డి అభినందించారు.



## ఉదయం నడక దినచర్య కావాలి

కడప, (చైతన్యరథం): రాక్స్టా ఆధ్వర్యంలో ఆదివారం కడప కోటిరెడ్డి సర్కిల్ నుంచి మహవీర్ సర్కిల్ వరకు నిర్వహించిన 10కే మారథాన్ రన్‌లో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, మారథాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం వాకింగ్ చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండగలుగుతామన్నారు. ఉదయం మేల్కొనడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయన్నారు. జీవితాల్లో నడకను ఒక భాగంగా అలవాటు చేసుకోవాలి పిలుపునిచ్చారు. కడప నగరంలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించిన రాక్స్టా నిర్వాహకులను, మారథాన్‌లో పాల్గొన్న ఔత్సాహిక రన్నర్స్‌ను అభినందించారు. మారథాన్‌లో కడప జిల్లాకు చెందిన ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఛత్రపతి శోభాయాత్ర**

కడప నగరంలోని బిల్టప్ సర్కిల్ వద్ద ఉన్న అంబాభవానీ గుడి దగ్గర నుంచి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి శోభాయాత్రను టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్ మాధవితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, టీడీపీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉనికి కోసం తోపుదుర్తి నీచ రాజకీయాలు



- అనంత ఎడారి కావాలని తోపుదుర్తి కుట్ర
- అన్నదాతలపై కపట ప్రేమ
- దళితుల జోలికొస్తే వంశీనే కాదు ఎవరైనా జైలుకెళ్లాల్సిందే
- మడకసిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మండిపాటు

అనంతపురం, (చైతన్యరథం): రాప్తాడు మాజీ శాసనసభ్యుడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రాజకీయాల్లో తన ఉనికిని కాపాడుకునేందుకు హంద్రీనీవాపై కుట్రపూరిత రాజకీయాలకు తెరలేపాడని మడకశిర శాసనసభ్యుడు, టీడీపీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు అన్నారు. నీటి ప్రాజెక్టులను గత ఐదేళ్లలో గాలికొదిలేసిన జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నేతలు నేడు రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని రైతులే చెబుతున్నారని పేర్కొన్నారు. అనంతపురంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంఎస్.రాజు మాట్లాడుతూ

సాగునీటి గురించి పోరాటాలు చేస్తామని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. హంద్రీనీవాకు లైనింగ్ చాలా అవసరమన్నారు. ప్రతి చెరువుకు నీరు ఇవ్వడానికి లైనింగ్ కావాల్సిందేనన్నారు. రైతుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్నా లైనింగ్ గురించి తోపుదుర్తి నీచ రాజకీయాలు చేయడన్నారు. చెరువుల నిండా నీరు ఉంటే సాగు, తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదన్నారు. సాగు, తాగు నీటి ప్రాజెక్టులపై ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే లైనింగ్ చాలా అవసరమన్నారు.

జగన్ పాలనలో హంద్రీనావాకు పైసా విదల్చలేదు.

వైసీపీ అధికారంలో ఉండగా హంద్రీనీవా నుండి చుక్కనీరు దిగువన ఉన్న చెరువులకు తెచ్చిన దాఖలాలు లేవని ఎమ్మెల్యే రాజు విమర్శించారు. కనీసం జంగిల్ క్లియరెన్స్ పనులు కూడా చేయలేదన్నారు. ఒక్క రూపాయి లైనింగ్ కోసం ఖర్చుపెట్టలేదన్నారు. రూ.6,500కోట్లతో లైనింగ్ కోసం టెండర్లు పిలిస్తే కాంట్రాక్టర్లకు జగన్ మీద నమ్మకం లేక వదిలేసి పారిపోయారన్నారు. 2017 ఉరవకొండలో నీటి ప్రాజెక్టుల కోసం జగన్ దీక్షలు చేసినప్పుడు అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో హంద్రీనీవాని పూర్తిచేసి ప్రతి చెరువుకు నీరు ఇస్తానని ప్రగల్భాలు పలికాడని గుర్తు చేశారు. ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క సాగునీటి ప్రాజెక్టులను సందర్శించి, వాటిని పూర్తిచేయడంపై జగన్ దృష్టి పెట్టలేదన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం రైతుల విషయంలో అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. రైతుల పట్ల జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉండి ఉంటే వైసీపీ నాయకులను ఎన్ని చెరువులు ఉన్నాయి? ఎంత ఆయకట్టు ఉంది? ఎంత నీరు కావాలి? అని ఏనాడూ అడిగి తెలుసుకున్న పరిస్థితులు లేవన్నారు. నాగార్జునసాగర్, ఎస్ఆర్బీసీ, కేసీ కెనాల్, తెలుగుగంగ ప్రాజెక్టు కాలువలు లైనింగ్ పూర్తయిన ప్రాజెక్టులు. అందుకే వీటి క్రింద ఉన్న ప్రతి చెరువు, కాలువలకు నీరు అందించగలుగుతున్నారు. నీటి ప్రాజెక్టులను కాంట్రాక్టర్లను కలుపుకుని కాసుల కోసం జగన్మోహన్ రెడ్డి దుర్వినియోగం చేశాడన్నారు. ఇలా చంద్రబాబు ఏనాడూ చేయలేదన్నారు. చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పట్టిసీమను పూర్తిచేసి వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చిన చరిత్ర ఉందన్నారు. సాగునీటి వ్యవస్థ, ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, రైతులకు ద్రోహం చేసిన నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిదన్నారు. వైసీపీ నాయకులకు, జగన్మోహన్ రెడ్డికి నీటి ప్రాజెక్టుల కోసం మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. తోపుదుర్తి స్థానంలో వైసీపీ వేరొకరిని తీసుకొస్తుందనే భయంతో తన ఉనికిని కాపాడుకోవడం కోసం హంద్రీనీవాపై రాజకీయం చేస్తున్నట్లు అర్థమవుతోందన్నారు. గత ఐదేళ్లలో హంద్రీనీవాపై వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టిందో తోపుదుర్తి చెప్పగలడా అని నిలదీశారు. హంద్రీనీవా నీటిని పుంగనూరుకు పెద్దిరెడ్డి తీసుకుపోతుంటే ఆపలేని చవట, దద్దమ్మ తోపుదుర్తి నీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడడం సరికాదన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాను తోపుదుర్తి ఎడారిగా మార్చాలనే కుట్రతో ఉన్నాడన్నారు. కూటమి ప్రభుత్వం హంద్రీనీవా లైనింగ్ పనులు పూర్తిచేస్తామన్నారు. ప్రతి చెరువుకు నీరు ఇస్తాం. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రైతులను ఆదుకుంటాం. లైనింగ్ పూర్తిచేసి చెరువులకు నీరు తెచ్చుకుంటే రైతులు సంతోషంగా ఉంటారని తెలియని తోపుదుర్తి, హంద్రీనీవా ద్రోహులను రైతులు నమ్మే పరిస్థితి లేదన్నారు. తోపుదుర్తి మీసం తీసినా, మీసం ఉంచుకుని ఉన్నా రైతులు నమ్మకంలో మార్పు రాదన్నారు. జగన్మోహన్ రెడ్డి నీటి ప్రాజెక్టులపై ఫీల్డుకు వెళ్లడం సంగతి ప్రక్కనబెడితే, కనీసం సమీక్ష కూడా నిర్వహించిన పరిస్థితులు లేవన్నారు. కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు తీసుకెళుతున్నట్లు జగన్మోహన్ రెడ్డి ఆడిన డ్రామాలు, పగటి వేషాలు రైతులు కళ్లారా చూశారన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వైసీపీ నేతలను రైతులు నమ్మే పరిస్థితి లేదన్నారు.

చంద్రబాబు పాలనలో కక్ష సాధింపులుండవు.

వంశీ అరెస్టుపై కక్షసాధింపు చర్యలు అని వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని, చంద్రబాబు పాలనలో కక్షసాధింపు అనే పదానికి తావు ఉండదు. నిజంగా కక్షసాధింపు చర్యలకు తమ ప్రభుత్వం పాల్పడితే కొడాలి నాని, వంశీ, జోగి రమేష్, పేర్ని నాని లాంటి వాళ్లు ఇప్పటికే ఊచలు లెక్కపెట్టాల్సి వచ్చేది. చంద్రబాబు ప్రభుత్వం చట్టాలను, రాజ్యాంగాన్ని గౌరవిస్తోందన్నారు. తప్పు చేసిన వాళ్లు ఎవరైనా చట్టం ముందు నిలబడాల్సిందేన్నారు. రానున్న రోజుల్లో గత ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను ఇబ్బందులు పెట్టినవారు, నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన వారు చట్టప్రకారం శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. గన్నవరంలో టీడీపీ కార్యాలయంపైకి వంశీ తన ముఠాను పంపించి, తగల బెట్టించి, దళితుడిని బెదిరించి కేసు ఉపసంహరించుకోవాలని ఒత్తిడి చేసిన విషయంలో అడ్డంగా బుక్కై జైలుకు వెళ్లాడన్నారు. రాష్ట్రంలో దళితుల జోలికి వస్తే వంశీనే కాదు ఎవరైనా జైలుకెళ్లక తప్పదు. రానున్న రోజుల్లో దళితులను ఇబ్బందులు పెట్టిన ప్రతి ఒక్కరూ జైలుకెళ్లక తప్పదు, శిక్ష అనుభవించక తప్పదు అని ఎంఎస్ రాజు పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలకు రూ.పది లక్షలు

## - పరిహారం ప్రకటించిన రైల్వే శాఖ

- ఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట ఘటన
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్రపతి ముర్ము
- నిర్వహణ, నిర్లక్ష్యలోపమేనంటున్న విపక్షాలు
- అనౌన్స్‌మెంట్‌తోనే గందరగోళమంటున్న పోలీసులు
- రైల్వే మంత్రిని తొలగించాలన్న 'తృణమూల్'
- యూపీలో ముందుజాగ్రత్తగా ట్రాఫిక్ ఆంక్షలు



న్యూఢిల్లీ: కుంభమేళాకు ప్రయాణికులు పోటెత్తడంతో శనివారం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో తొక్కిసలాట చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 18 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు రైల్వేశాఖ అధికారులు ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పగాయాలైనవారికి రూ.లక్ష ఇస్తామన్నారు. ఇక మృతుల్లో బీహార్‌కు చెందిన 9మంది, ఢిల్లీకి చెందిన 8మంది, హరియాణాకు చెందిన ఒకరు ఉన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని, అదనపు భద్రతా బలగాలను మోహరించినట్టు అధికారులు తెలిపారు.

**రాష్ట్రపతి దిగ్భ్రాంతి..**



రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 'న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించడం బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అని ఆమె ఎక్స్ వేదికపై రాసుకొచ్చారు. ఈ ఘటపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ సైతం విచారం వ్యక్తం చేశారు. కుంభమేళాకు వెళ్లేందుకు ఢిల్లీ రైల్వేస్టేషన్లో ప్రయాణికులు పోటెత్తడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. 14వ నంబరు ఫ్లాట్‌ఫాంపై ప్రయాగ్ రాజ్ ఎక్స్‌ప్రెస్ నిలిచి ఉండడంతో భక్తులు అక్కడకు చేరుకున్నారు. స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్ల ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు అదే సమయంలో 12, 13, 14 నంబరు ఫ్లాట్‌ఫాంలపై ఉన్నారు. దీంతో ఒక్కసారిగా అక్కడ రద్దీ పెరిగిపోయి తొక్కిసలాటకు దారితీసింది. ఈ ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తొక్కిసలాట నేపథ్యంలో రద్దీని నివారించేందుకు నాలుగు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్టు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

***నిర్లక్ష్యం.. నిర్వహణాలోపం!***

న్యూఢిల్లీ రైల్వేస్టేషన్లో కుంభమేళాకు వెళ్లే ప్రయాణికులు పోటెత్తడంతో తొక్కిసలాట చోటు చేసుకోవడంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. రైల్వేశాఖ నిర్లక్ష్యంతోనే దుర్ఘటన జరిగిందని విమర్శించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. తొక్కిసలాట ఘటన తనను ఎంతో బాధించిందని రాహుల్ పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటన రైల్వేశాఖ వైఫల్యానికి నిదర్శనమన్నారు. నిర్వహణ లోపం, నిర్లక్ష్యం కారణంగానే అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు.

ప్రభుత్వ అసమర్థత కారణంగానే ఘటన చోటుచేసుకుందని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ఎక్స్ వేదికగా ఆరోపించారు. 'ఇది తీవ్ర విషాదకరం. అక్కడి నుంచి వచ్చిన విజువల్స్ భయంకరంగా ఉన్నాయి. కేంద్రం పర్యవేక్షణలో, దేశ రాజధానిలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం పూర్తిగా ప్రభుత్వ అసమర్థతే. మరణించిన, గాయపడినవారి ఖచ్చితమైన గణాంకాలు ఎప్పుడు తెలుస్తాయి?. రద్దీ నియంత్రణకు చర్యలు ఎందుకు తీసుకోలేదు? కుంభమేళా నేపథ్యంలో రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను ఎందుకు నడపలేదు? అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సైతం ఇలాంటి ఆరోపణలు చేశారు. తొక్కిసలాటకు కారణాలపై ఢిల్లీ పోలీసులు విచారణ చేస్తున్నారు. కారణాలు తెలుసుకునేందుకు రైల్వేస్టేషన్లోని సీసీటీవీలను పరిశీలిస్తున్నట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

***అనౌన్స్‌మెంట్‌తోనే గందరగోళం***

ఢిల్లీ రైల్వే స్టేషన్లో తొక్కిసలాటకు కుంభమేళాకు వెళ్లే రైళ్ల పేర్లలో గందరగోళమే కారణం కావొచ్చని పోలీసులు చెబుతున్నారు. ప్రయాగ్ రాజ్‌కు వెళ్లే రెండు రైళ్లకు దాదాపు ఒకేలాంటి పేరుండటంతో ప్రయాణికులు తికమకపడ్డారని పేర్కొన్నారు. శనివారం రాత్రి తొలుత ప్రయాగ్‌రాజ్ స్పెషల్ రైలు ఫ్లాట్‌ఫాం నెంబర్ 16పైకి వస్తుందని అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. మరోవైపు 14 నెంబర్ ఫ్లాట్‌ఫాంపై ప్రయాగ్ రాజ్ ఎక్స్‌ప్రెస్ అప్పటికే ఉంది. దానినే తాము ఎక్కాల్సిన రైలుగా భ్రమించి కొందరు అక్కడకు చేరారు. కానీ, అనౌన్స్‌మెంట్ వినగానే.. తాము ఎక్కాల్సిన రైలు 16వ నెంబర్ ఫ్లాట్‌ఫాం వద్దకు వస్తోందని.. తాము దానిని అందుకోలేమని కంగారుపడ్డారు. దీంతో ఒక్కసారిగా వందలమంది ఫ్లాట్‌ఫాం నెంబర్ 16వైపు పరుగులు పెట్టారు. అప్పటికే 12, 13, 14 ఫ్లాట్‌ఫాంలు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. దీనికితోడు 16వైపు వెళ్లేవారి హడావుడితో తొక్కిసలాట జరిగింది. ప్రయోగ్‌రాజ్ వెళ్లేందుకు ఆ సమయంలో నాలుగు రైళ్లున్నాయి. వాటిల్లో మూడు ఆలస్యమయ్యాయి. దీంతో చాలామంది యాత్రికులు 14వ నెంబర్ ఫ్లాట్‌ఫాంపైకి చేరారు. ఢిల్లీ రైల్వే స్టేషన్లో పరిస్థితిపై ఓ యాత్రికుడు స్పందిస్తూ.. "నేను నా జీవితంలో ఎన్నడూ ఒక రైల్వే స్టేషన్లో అంతమంది జనాలను చూడలేదు. అధికారులు అక్కడే ఉన్నారు. కానీ, ప్రయాణికుల సంఖ్య ఒక్కసారిగా పెరిగిపోవడంతో.. నియంత్రించడం వారి వల్లకాలేదు" అని వెల్లడించాడు.

**రైల్వేమంత్రి రాజీనామా చేయాలి**

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో జరిగిన తొక్కిసలాటలో 18మంది ప్రాణాలు కోల్పోవడంపై ఆప్‌ఆద్మీ ఎంపీ రాఘవ్ చద్దా స్పందించారు. ఈ ప్రమాదానికి బాధ్యత వహిస్తూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో తరచుగా రైలు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ వాటి నివారణకు కేంద్రం ఎటువంటి చర్యలు తీసుకోవట్లేదని మండిపడ్డారు. రైళ్లలో పెరుగుతున్న రద్దీ అంశాన్ని ఫిబ్రవరి 11న పార్లమెంటులో తాను లేవనెత్తినా.. ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు జరిగిన ఘటనకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

**రాజకీయ దుమారం రేపిన ఎల్జీ పోస్ట్..**

తొక్కిసలాట ఘటనలో 18మంది మృతిచెందిన విషయంపై ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ మొదట ఈ ఘటనలో మృతిచెందిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. అయితే నిమిషాల వ్యవధిలో ఆ పోస్టుని మృతులకు సంబంధించిన ప్రస్తావన తీసేసి, తొక్కిసలాట దురదృష్టకరమని.. బాధితులకు అందుతున్న సహాయక చర్యలను తాను నిరంతరం పర్యవేక్షిస్తున్నానని పేర్కొన్నారు. కాగా ఎల్జీ ఎడిట్ చేసిన సోషల్ మీడియా పోస్టు రాజకీయ దుమారం చెలరేగింది.

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైల్వే వ్యవస్థలో లోపంవల్ల ఈ ప్రమాదం జరిగింది కాబట్టి మృతుల వివరాలు తెలియకుండా ఉండేందుకు ఎల్జీ ప్రయత్నిస్తున్నారని ఆప్ నేతలు ఆరోపించారు. కోట్లాది ఢిల్లీ ప్రజలకు భాజపా ప్రభుత్వం బాధ్యత వహిస్తోందని.. తన బాధ్యత నుంచి తప్పించుకోవడంలో సక్సేనా ఎంత నిపుణులనే విషయం ఆయన చేసిన ఈ ట్వీట్‌ను బట్టి తెలుస్తోందని అన్నారు.

***రైల్వే మంత్రిని తొలగించాలన్న 'తృణమూల్'***

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనను కప్పిపుచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. రైల్వే శాఖ నిర్వహణ వైఫల్యంతో జరిగిన ఘటనలో మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించాలని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాట ఘటనలో ఇప్పటివరకు 18మంది మృతిచెందిన ఘటనపై మమతా బెనర్జీతో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తూ.. 'ఎక్స్'లో పోస్టులు పెట్టారు. ఇది మాటల్లో చెప్పలేని విషాద ఘటన అని తృణమూల్ కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ సాగరిక ఘోష్ అన్నారు. నిర్లక్ష్యంగా ఉంటూ దేశ ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు.

***ఉత్తరప్రదేశ్లో ట్రాఫిక్ ఆంక్షలు..***

ఢిల్లీలో జరిగిన ఘటనతో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రంలోని అన్ని రైల్వే స్టేషన్లు, బస్‌స్టాండ్లలో భారీఎత్తున పోలీసులను మోహరించింది. వారాంతం కావడంతో భక్తులు పెద్దఎత్తున పోటెత్తడంతో తగిన ఏర్పాట్లు చేస్తోంది. ప్రయాగ్‌రాజ్ సరిహద్దు ప్రాంతాల్లో వాహనాలు దాదాపు 24గంటలపాటుగా నిలిచిపోయినట్లు అధికారులు పేర్కొన్నారు. కుంభమేళా ముగింపు దశకు వచ్చినప్పటికీ భక్తుల రద్దీ ఏమాత్రం తగ్గట్లేదని అన్నారు. ఇప్పటి వరకు దాదాపు 50కోట్లకు పైగా ప్రజలు పుణ్యస్నానాలు ఆచరించినట్లు తెలిపారు.

# చేతులు, కాళ్లు కట్టేసి మరీ.. 'డిపోర్టేషన్' కష్టాలను చెబుతున్న బాధితులు




అమెరికాలోకి అక్రమంగా ప్రవేశించిన వారిని తిప్పి పంపేందుకు ట్రంప్ యంత్రాంగం భారీ ఆపరేషన్ చేపట్టింది. స్వదేశానికి పంపించే క్రమంలో అమెరికా అనుసరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మానవీయంగా వ్యవహరించే అంశంపై అమెరికాతో సంప్రదింపులు చేస్తామని భారత్ కూడా ఇటీవల పేర్కొంది. ఈ నేపథ్యంలో అమృత్‌సర్‌లో దిగిన రెండో విమానంలోనూ అక్రమ వలసదారులను బంధించి తీసుకువచ్చినట్లు బాధితులు పేర్కొన్నారు.

**కాళ్లకు గొలుసులు..**

'డిపోర్టేషన్'లో భాగంగా 116మంది భారతీయులతో కూడిన రెండో విమానం శనివారం రాత్రి అమృత్‌సర్‌కు చేరుకుంది. ఇందులో హోషియార్‌పూర్ జిల్లా కురలా కలాన్‌కు చెందిన దల్జిత్ సింగ్ అనే వ్యక్తి.. అమెరికా ప్రయాణం గురించి మీడియాతో మాట్లాడాడు. తిరిగి వచ్చే సమయంలో అమెరికా అధికారులు వ్యవహరించిన తీరును వివరించాడు. "కాళ్లకు గొలుసులు, చేతులకు సంకెళ్లు వేశారు. ముగ్గురు మహిళలు, ముగ్గురు చిన్నారులను మాత్రం నిర్బంధించలేదు. విమానం అమృత్‌సర్‌లో ల్యాండ్ అయ్యే ముందు సంకెళ్లను తొలగించారు" అని దల్జిత్ సింగ్ పేర్కొన్నారు.

**రూ.65లక్షలకు డీల్!**

గతేడాది 'డంకీ రూట్లో' అమెరికాకు ఓ ఏజెంట్ తీసుకెళ్లిన తీరును.. వలసదారులు పడుతున్న బాధలను దల్జిత్ వివరించాడు. "లీగల్ పద్ధతిలోనే అమెరికాకు తీసుకెళ్తామని ఏజెంట్ చెప్పాడు. రూ.65 లక్షలు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. అడ్వాన్సుగా ఒక ఎకరం భూమిని అతడికి రాసిచ్చాం. నేను అమెరికా వెళ్లే మార్గమధ్యలో ఉండగానే మరో నాలుగు ఎకరాల భూమికి సంబంధించి సదరు ఏజెంట్ నా భార్యనుంచి 'పవర్ ఆఫ్ అటార్నీ' రాయించుకున్నాడు.

నేరుగా విమానం ఉంటుందని చెప్పి అక్రమ మార్గంలో అమెరికాకు తీసుకెళ్లాడు. తొలుత బ్రెజిల్‌కు.. అక్కడ ఓ నెల గడిచిన తర్వాత డంకీ మార్గంలో అమెరికాకు పంపించారు. ప్రమాదకర కొండల్లో నడుచుకుంటూ, నదులు దాటుకుంటూ, కొంత దూరం టాక్సీలో ప్రయాణం సాగింది. పనామాను దాటేందుకు మూడు రోజులు పట్టింది. కొంతదూరం పడవ ప్రయాణం అనంతరం చివరకు మెక్సికో చేరుకున్నాం. అక్కడ సుమారు నెల గడిచిన తర్వాత జనవరి 27న అమెరికాలోకి ప్రవేశించాం. గస్తీలో ఉన్న అమెరికా సరిహద్దు దళం మమ్మల్ని నిర్బంధించింది." అని దల్జిత్ పేర్కొన్నాడు. ఏజెంట్లను నమ్మి మోసపోవద్దని, అక్రమ మార్గంలో వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించాడు.

**మండిపడ్డ సీఎం..**

అక్రమ వలసదారులతో కూడిన అమెరికా సైనిక విమానాలు పంజాబ్‌లో దిగడంపై ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పవిత్రమైన నగరాన్ని 'డిపోర్టేషన్' కేంద్రంగా మార్చవద్దన్న ఆయన.. దేశంలో అనేక ఎయిర్‌బేస్‌లు ఉన్నాయని, ఈ విమానాలను అక్కడ ల్యాండింగ్ చేసుకోవచ్చన్నారు. వలసదారులు రాక నేపథ్యంలో అమృత్‌సర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయన.. సెకండ్ బ్యాచ్‌లో వచ్చిన పంజాబ్ సహా ఇతర రాష్ట్రాల ప్రజలను వారి స్వస్థలాలకు పంపించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.

**157 మందితో మూడో విమానం..**

అమెరికా అక్రమ వలసదారులకు సంబంధించి ఫిబ్రవరి 5న తొలి విమానంలో 104మంది భారత్‌కు చేరుకోగా.. 116 మందితో ఫిబ్రవరి 15న రెండో విమానం చేరుకుంది. మూడో విమానంలో 157మంది అక్రమ వలసదారులు భారత్‌కు చేరుకోనున్నట్టు సమాచారం.

# దేశ రక్షకుడు ఏంచేసినా ఓకే!

## - నెపోలియన్ కోట్‌ను పోస్టు చేసిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలనలో సంస్కరణల జోరును పెంచిన విషయం తెలిసిందే. నిత్యం పదుల సంఖ్యలో కార్యని ర్వాహక ఉత్తర్వుల (ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్)పై సంతకాలు చేస్తున్నారు. వీటిల్లో అక్రమ వలసలకు వ్యతిరేకంగా తీసుకుంటున్న చర్యలు, ట్రాన్స్‌జెండర్లు యూఎస్ సైన్యంలో పనిచేయకుండా నిషేధం, ప్రభుత్వ నియామకాలపై బ్యాన్, క్యాపిటల్ హిల్‌పై దాడిచేసిన వారికి క్షమాభిక్ష, ప్రపంచ కుబేరుడు మస్క్ నేతృత్వం వహిస్తున్న డోజ్‌కు కీలక బాధ్యతలు అప్పజెప్పడం, ఫెడరల్ వర్క్ ఫోర్స్‌ను తగ్గించే ప్రయత్నాలు, జన్మతః వచ్చే పౌరసత్వం రద్దు వంటి విషయాలపై పలు వ్యాజ్యాలను ఎదుర్కొంటున్నారు. యూఎస్ రాజ్యాంగానికి విరుద్ధంగా ఆయన నిర్ణయాలు తీసుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో తన సొంత సోషల్ మీడియా ట్రూత్ వేదికగా ట్రంప్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది.

"తన దేశాన్ని రక్షించేవాడు ఎటువంటి చర్యలు తీసుకున్నా.. అది చట్టాల్ని ఉల్లంఘించినట్లు కాదు" అని ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ వ్యాఖ్యల ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ పోస్టుతో ఆయన తన చర్యలను సమర్థించుకుంటున్నట్లు స్పష్టమవు తోంది. ఫ్రాన్స్‌ను నెపోలియన్ పరిపా లిస్తున్న సమయంలో.. తన నిరంకుశ పాలనను సమర్థిస్తూ తరచూ ఆయన ఈ వ్యాఖ్యలు చేసేవారు. ట్రంప్‌నకు బద్ధవిరోధి అయిన కాలిఫోర్నియా సెనేటర్ ఆడమ్ షిఫ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ అమెరికా అధ్యక్షుడు 'నిజమైన నియంతలా మాట్లాడారు' అని అభివర్ణించారు.

అంతర్జాతీయ కార్యక్రమాలకు యూఎస్ ఎయిడ్ సంస్థ ద్వారా అందుతున్న నిధులను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, ఈ ఆదేశాలపై ఫెడరల్ జడ్జి అమీర్ అలీ తాజాగా తాత్కాలికంగా స్టే ఇచ్చారు. తన ఉత్తర్వును అమలు చేస్తున్నదీ లేనిదీ అయిదు రోజుల్లో తెలపాలని ట్రంప్ సర్కారును ఆదేశించారు.

# భారత్ 'ఓటింగ్' నిధులకు డోజ్ కోత




అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో వృథా వ్యయం కట్టడే లక్ష్యంగా రూపొందించిన డోజ్ విభాగం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా వివిధ దేశాలకు అమెరికా అందించే నిధులకు కోత విధిస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో జరిగే ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు అందించే 21 మిలియన్ డాలర్లను రద్దు చేసినట్లు పేర్కొంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది.

***కోతలపై స్పందించిన భాజపా..***

డోజ్ విభాగం తాజా నిర్ణయంపై భాజపా నేత అమిత్ మాలవీయ స్పందించారు. 'ఓటర్ల సంఖ్య పెంచేందుకు 21 మిలియన్ డాలర్ల, ఇది భారతదేశ ఎన్నికల ప్రక్రియలో ప్రత్యేక్ష భాగం కాదు. దీనినుంచి ఎవరు లాభపడుతున్నారు? అధికార పార్టీ మాత్రం కాదు' అని మాలవీయ ఎక్స్‌లో రాసుకొచ్చారు.

***బంగ్లాదేశ్‌కు 29 మిలియన్ డాలర్లు..***

బంగ్లాదేశ్‌లో రాజకీయ స్థిరత్వాన్ని మెరుగుపరిచేందుకు అందిస్తున్న 28 మిలియన్ డాలర్లకు కూడా డోజ్ కోత విధించింది. ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజీనామా అనంతరం మహమ్మద్ యూనస్ నేతృత్వంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఇక నేపాల్, కంబోడియా, ఆసియా వంటి పలు దేశాలకూ వివిధ రూపాల్లో అమెరికా అందించే సాయాన్ని నిలిపివేశారు.

# బ్రిటన్‌లో 200ఏళ్ల రైల్వే వేడుక

లండన్ రైల్వే వ్యవస్థ ఏర్పడి 200 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా బ్రిటన్ త్వరలో బాలీవుడ్ తరహాలో వేడుకల్ని నిర్వహించనుంది. అత్యంత ప్రజాదరణ పొందిన బాలీవుడ్ చిత్రం దిల్‌వాలే దుల్హనియా లే జాయేంగేలో షారుక్ ఖాన్, కాజోల్ తొలిసారిగా తారసపడే సన్నివేశాన్ని లండన్‌లోని కింగ్ క్రాస్ రైల్వే స్టేషన్లో చిత్రీకరించిన నేపథ్యంలో అలాంటివి గుర్తుచేసేలా వేడుకల్ని జరపనున్నారు. దీనికోసం ఆ చిత్ర నిర్మాణ కంపెనీ అయిన యశ్ రాజ్ ఫిల్మ్స్‌తో కలిసి బ్రిటన్ రైల్వే ఏర్పాట్లు చేస్తోంది. మే నెలలో మాంచెస్టర్, లండన్ రైల్వే స్టేషన్లలో భారీఎత్తున వేడుకల్ని నిర్వహించనున్నారు. వివిధ ప్రాంతాలను అనుసంధానం చేసే రైళ్లతో ప్రజలకున్న ప్రేమపూర్వక సంబంధాలను మరోసారి చాటేలా ఇవి ఉంటాయని రైల్వే వర్గాలు తెలిపాయి.



# అమెరికా అండతోనే మనుగడ

**ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ**

అమెరికా మద్దతు లేకుండా రష్యా దాడుల నుంచి ఉక్రెయిన్ మనుగడ సాధించడం కష్టమేనని అధ్యక్షుడు జెలెన్ స్కీ పేర్కొన్నారు. అమెరికా -రష్యా అధ్యక్షుల మధ్య ఇటీవల చోటుచేసుకున్న ఫోన్ సంభాషణ నేపథ్యంలో ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జెలెన్ స్కీ ఈ విధంగా స్పందించారు. "అమెరికా మద్దతు లేకుండా ఉక్రెయిన్ మనుగడ కష్టం, అసాధ్యం కూడా. వారి మద్దతు లేకుంటే మేం జీవించే అవకాశాలు చాలా తక్కువ" అని ఎన్బీసీ ఇంటర్వ్యూలో జెలెన్ స్కీ పేర్కొన్నారు. యుద్ధాన్ని ముగించాలని పుతిన్ కోరుకోవడం లేదన్నారు. విరామ సమయంలో మరింత సిద్ధం కావడం, సైనిక బలగాల శిక్షణ, రష్యాపై విధించిన కొన్ని ఆంక్షలను ఎత్తివేయించుకోవడం కోసం పలు ఒప్పందాలు చేసుకోవాలని ఆయన భావిస్తున్నట్టు వ్యాఖ్యానించారు.



**ఐరోపాకు హెచ్చరిక..**

మ్యూనిక్‌లో జరిగిన భద్రతా సదస్సులో మాట్లాడిన జెలెన్‌స్కీ ఐరోపా గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యాతో ఐరోపాకు ప్రమాదం పొంచి ఉందని.. ఐరోపా ఇప్పటికైనా మేల్కొని, సొంతంగా సైన్యాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. గతంలోలా ఐరోపాకు అమెరికా అండగా నిలవదన్న ఆయన.. త్వరలో ఐరోపాపై రష్యా దాడి చేసే అవకాశం ఉందన్నారు. మరోవైపు రష్యాతో ట్రంప్ జరుపుతున్న చర్చల్లో ఉక్రెయిన్ భాగస్వామ్యం లేకపోవడంపై జెలెన్ స్కీ అసంతృప్తి వ్యక్తంచేశారు.

యుద్ధం ముగింపునకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న డొనాల్డ్ ట్రంప్.. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీలతో ఇటీవల వేర్వేరుగా మంతనాలు జరిపారు. పుతిన్‌తో దాదాపు గంటన్నరపాటు చర్చలు జరిపినట్లు స్వయంగా ట్రంప్ వెల్లడించారు. నాటోలో ఉక్రెయిన్ చేరిక ఆచరణాత్మకంగా సాధ్యంకాదని భావిస్తున్నానని చెప్పిన ట్రంప్.. గతంలో కోల్పోయిన భూభాగాన్ని తిరిగి పొందే అవకాశం కూడా ఉక్రెయిన్‌కు లేదన్నారు.



# బ్రెజిల్ వేదికగా బ్రిక్స్

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు బ్రెజిల్‌లోని రియో డి జెనీరోలో జరుగనున్నట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. జులై 6, 7 తేదీల్లో దీనిని నిర్వహించనున్నట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి మౌరో వియోరా పేర్కొన్నారు. బ్రిక్స్ దేశాల అభివృద్ధి, సహకారం, ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ఈ సదస్సుల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు.

గతేడాది అక్టోబరులో రష్యాలోని కజాన్ నగరం వేదికగా సదస్సు జరిగిన సంగతి తెలిసిందే. దీనికి భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సహా పలువురు దేశాధినేతలు హాజరయ్యారు. రష్యా– ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలోని పరిస్థితులు, ఉగ్రవాదంవంటి సమస్యలపై దేశాధినేతలు చర్చించారు. ఈ సమావేశంలోనే భారత్, చైనాల సరిహద్దు వివాదంపై కీలక చర్యలు తీసుకొన్నారు.

**తూర్పు ఉక్రెయిన్‌పై పట్టు బిగిస్తున్న రష్యా**

బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీ రూపొందించడంపై దృష్టి సారించాలని పుతిన్ ఆ సదస్సులో పిలుపునిచ్చారు. ప్రస్తుతం కూటమిలోని దేశాలు డిజిటల్ కరెన్సీ వాడుకునేందుకు భారత్‌తో కలిసి రష్యా పని చేస్తుందన్నారు. ఈ ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా పరిగణించారు. డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని వాడకంలోకి తెస్తే ఆ దేశాలపై 100 శాతం సుంకాలు విధిస్తామంటూ హెచ్చరించారు.

# సింధ్‌లో నెత్తురోడిన రహదార్లు

## - 16మంది దుర్మరణం



పాకిస్థాన్‌లోని సింధ్ ప్రావిన్స్‌లో రహదారులు నెత్తురోడాయి. రెండు వేర్వేరుచోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 16మంది దుర్మరణం చెందగా.. 45మందికి గాయాలైనట్లు పోలీసులు వెల్లడించారు. సింధ్ ప్రావిన్స్‌లోని ఖైర్పూర్ సమీపంలోని రాణిపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 11మంది మృతిచెందారు. 35మందికి గాయాలయ్యాయి. బురేవాలా నుంచి వస్తున్న బస్సు జాతీయ రహదారిపై రిక్షాను ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. అలాగే, షహీద్ బెనజీరాబాద్ జిల్లాలోని ఖాజీ అహ్మద్ పట్టణం సమీపంలో మరో దుర్ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న వ్యాన్.. ట్రయిలర్‌ను ఢీకొట్టడంతో ఐదుగురు మృతిచెందగా.. 10మంది గాయపడ్డారు. వేగంగా ప్రయాణిస్తున్న వ్యాను.. తొలుత గాడిద బండిని ఢీకొట్టి ఆ తర్వాత ఎదురుగా వస్తున్న ట్రయిలర్‌ను ఢీకొట్టడంతో ఈ ఘటన జరిగినట్టు పోలీసులు వివరించారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## మాలిలో కుప్పగూలిన గని..

# 42మంది దుర్మరణం



పశ్చిమ ఆఫ్రికా దేశమైన మాలిలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తూర్పు మాలిలో ఓ బంగారు గని కుప్ప కూలి 42మంది కార్మికులు మృత్యువాత పడ్డారు. అనేకమంది గాయపడినట్టు అధికారులు వెల్లడించారు. నెల వ్యవధిలోనే ఈ తరహా ఘటనల్లో ఇది రెండోది కావడం గమనార్హం. చైనా దేశస్థుల నిర్వహణలో ఉన్న గనిలో శనివారం కొండచరియలు విరిగిపడి ఇప్పటివరకు ప్రాథమికంగా 42మంది చనిపోయినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులు వెల్లడించారు. ఈ గని చట్టబద్ధంగా నిర్వహిస్తున్నారా? లేదా? అనే విషయాన్ని తెలుసుకొనేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. జనవరి 29న, కౌలికోరో అనే ప్రాంతంలో బంగారు గని కూలడంతో అనేకమంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఎక్కువమంది మహిళలే. అలాగే, గతేడాది జనవరిలోనూ మాలి రాజధాని బమాకో సమీపంలో జరిగిన దుర్ఘటనలో 70మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం అప్పట్లో విషాదం రేపింది. మాలి జనాభాలో 2 మిలియన్ల (10శాతం) కన్నా ఎక్కువ మంది మైనింగ్ రంగంపైనే ఆధారపడి ఉన్నట్టు పేర్కొంది. ఆఫ్రికా దేశాల్లో మూడో అతి పెద్ద బంగారు ఉత్పత్తిదారుగా ఉన్న మాలిలో గనుల ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటుంటాయి.



# మార్చి 22 నుంచి ఐపీఎల్ 2025

**- 65 రోజులు.. 74 మ్యాచ్‌లు**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 పూర్తి షెడ్యూల్ వివరాలు వచ్చేశాయి. 65 రోజుల పాటు సాగే 74 మ్యాచుల పూర్తి వివరాలను అధికారికంగా మెగా లీగ్ నిర్వాహకులు ప్రకటించారు. మార్చి 22 నుంచి మే 18 వరకు 70 లీగ్ మ్యాచులు జరగనున్నాయి. ప్లే ఆఫ్స్ మే 20 నుంచి మే 25 వరకు నిర్వహించనున్నారు.

మార్చి 22న ఓపెనింగ్ మ్యాచ్ కోల్ కతా వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్ – రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. మార్చి 23న రెండు మ్యాచులు జరగనున్నాయి. అందులో తొలి మ్యాచ్ సన్ రైజర్స్ హైదరాబాద్ – రాజస్థాన్ రాయల్స్ మధ్య జరగగా... రెండో మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ – ముంబయి ఇండియన్స్ మధ్య జరగనుంది. ఎలిమినేటర్, క్వాలిఫయర్ 1 మ్యాచ్‌లు మే 20, 21 తేదీలలో హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ కోల్ కతా ఈడెన్స్ గార్డెన్స్ లో జరగనుంది.

### హైదరాబాద్ మ్యాచ్‌లు ఎప్పుడంటే?

హైదరాబాద్ తమ తొలి మ్యాచ్‌ను రాజస్థాన్‌తో మార్చి23న తలపడనుంది ఆ తర్వాత మార్చి 27న లఖ్‌నవూతో, మార్చి 30న దిల్లీ




క్యాపిటల్స్, ఏప్రిల్ 3న కోల్‌కతా నైట్ రైడర్స్ తో, ఏప్రిల్ 6న గుజరాత్, ఏప్రిల్ 12 పంజాబ్ కింగ్స్ తో, ఏప్రిల్ 17న ముంబయి ఇండియన్స్, 23న ముంబయి ఇండియన్స్, 25న చెన్నై సూపర్ కింగ్స్, మే 2న గుజరాత్ టైటాన్స్, 5న దిల్లీ క్యాపిటల్స్, 10న కోల్‌కతా, 13న ఆర్సీబీ, మే 18న లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తో ఆడనుంది.










# నా కొడుకును చూసి రెండేళ్లు దాటింది!

**- ధావన్ ఎమోషనల్**



టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్ తన వ్యక్తిగత జీవితంలో కఠిన పరిస్థితులను ఎదుర్కొంటున్నాడు. 2023లో తన భార్య ఆయేషా ముఖర్జీ నుంచి విడాకులు తీసుకున్న ధావన్, తన కుమారుడు జోరావర్ సంరక్షణను కోల్పోయాడు. కానీ, తన కుమారుడిని కలవొచ్చని, వీడియో కాల్ ద్వారా టచ్‌లో ఉండేందుకు కోర్టు అనుమతిచ్చినా ఫలితం లేకపోయింది. జొరావర్‌ను చూసేందుకు, మాట్లాడేందుకు పూర్తిగా అవకాశం లేకుండా శిఖర్ మాజీ భార్య అయేషా బ్లాక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే తన కుమారుడిని తలచుకుని శిఖర్ మరోసారి ఎమోషనల్ అయ్యాడు.

### కష్టంగా ఉంది- చాలా మిస్ అవుతున్నా

'నా కొడుకు జొరావర్‌ను చూసి రెండేళ్లు అవుతుంది. అతడితో మాట్లాడి ఏడాది అవుతుంది. అన్ని వైపులా నన్ను బ్లాక్ చేశారు. ఇది చాలా కష్టంగా ఉంది. కొడుకును మిస్ అవుతున్నాను. కానీ, నేను రోజూ అతడితో ఆధ్యాత్మికంగా మాట్లాడుతాను. అతడితో మాట్లాడుతున్నట్లు, కౌగిలించుకున్నట్లు ఫీలవుతాను. ఒకవేళ నా కొడుకును వెనక్కి రప్పించాలనుకుంటే నాకున్న దారి ఇదొక్కటే. బాధపడటం వల్ల ఏమీ జరగదు. నా కొడుకు జొరావర్ వయసు 11 ఏళ్లు. కానీ అతడితో రెండున్నరేళ్లు మాత్రమే గడిపాను' అని శిఖర్ ఓ పాడ్ కాస్ట్‌లో వ్యాఖ్యానించాడు.

తన కుమారుడిని భవిష్యత్తులో కలిసే అవకాశమొస్తే, ఆ క్షణాన్ని ఎలా ఆస్వాదిస్తాడో ధావన్ భావోద్వేగంతో చెప్పుకొచ్చాడు. 'ముందుగా నా కొడుకు జొరావర్‌ను కౌగిలించుకుంటాను. అతడితో గడపడానికి సమయం కేటాయిస్తాను. జొరావర్ మాట వినడానికి ప్రాధాన్యత ఇస్తాను. నా ఇన్నింగ్స్ గురించి చూపించాలనే ఆలోచన నాకు లేదు. ఒకవేళ బాధతో జొరావర్ ఏడిస్తే నేను ఏడుస్తాను. నా కొడుకుతో గడిపే సమయాన్ని ఆస్వాదిస్తాను' అని ధావన్ తెలిపాడు.

'అతడు నా ఇన్నింగ్స్ చూసినా, చూడకపోయినా నాకు సంబంధం లేదు. నాకు నా కొడుకే సంతోషమే ముఖ్యం. జొరావర్ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటాను. నన్ను అన్ని చోట్లా బ్లాక్ చేసినప్పటికీ, ఇప్పటికీ ప్రతి మూడు లేదా నాలుగు రోజులకు ఒకసారి జొరావర్‌కు మెసేజ్ పంపుతుంటాను. వాటిని అతడు చదువుతాడని నేను అనుకోను. ఆ మెసెజ్‌లు చదవకపోయినా నాకు అభ్యంతరం లేదు. కానీ అతడిని కలిసేందుకు ప్రయత్నించడం నా బాధ్యత. నేనెప్పుడు ఇది చేస్తూనే ఉంటాను' అని శిఖర్ తన కొడుకుపై ఉన్న ప్రేమను వ్యక్తపరిచాడు.

ఆస్ట్రేలియాకు చెందిన బాక్సర్ ఆయేషా – ధావన్ 2012లో మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. వీరికి జొరావర్ అనే ఓ కుమారుడు ఉన్నాడు. అయితే 2023లో మనస్పర్థలు రావడం వల్ల ధావన్– అయేషా ముఖర్జీ విడాకులు తీసుకున్నారు. అప్పటికి రెండేళ్ల క్రితమే తాము విడిపోతున్నట్టు ధావన్ దంపతులు ప్రకటించారు.

**భారత క్రికెట్ ఫ్యాన్స్‌కు అఫర్ ..**

# అందుబాటులో అదనపు టికెట్స్

పాకిస్థాన్ వేదికగా మరో మూడు రోజుల్లో ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. అయితే ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా ఆడే మ్యాచ్‌లను చూడాలనుకునే క్రికెట్ అభిమానులకు గుడ్‌న్యూస్. ఈ మ్యాచ్ కోసం ఎక్స్ ట్రా టికెట్లను అందుబాటులో ఉంచింది అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ). ఇప్పటికే ఈ టికెట్లను ఆన్‌లైన్‌లో జారీ చేసినట్లు తెలిపింది ఐసీసీ. ఫిబ్రవరి 16 మధ్యాహ్నం 1.30 గంటల నుంచి టికెట్ల అమ్మకాలను ప్రారంభించింది.

### టీమిండియా తలపడేది వీరితోనే..

టీమిండియా ఆడే మూడు గ్రూప్ మ్యాచులకు అదనంగా టికెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు తొలి సెమీఫైనల్ కు సంబంధించి పరిమిత టికెట్లు జారీ చేసినట్లు వెల్లడించింది. టీమిండియా తన తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో పోటీ పడనుది. ఫిబ్రవరి 23న పాకిస్థాన్ తో, మార్చి 2న న్యూజిలాండ్‌తో భారత జట్టు తలపడనుంది. మార్చి 4న తొలి సెమీస్ మ్యాచ్ నిర్వహించనున్నారు.

### తొలి సెమీస్ ముగిశాకే...

మార్చి 9న జరిగే ఫైనల్ మ్యాచ్ టికెట్లను.. తొలి సెమీస్ ముగిశాక విడుదల చేస్తామని తెలిపింది. ఒకవేళ టీమిండియా ఫైనల్‌కు అర్హత సాధిస్తే.. దుబాయ్ వేదికగానే తుది పోరు జరగనుంది. లేదంటే లాహోర్ వేదికగా టైటిల్ పోరు ఉంటుంది. కాబట్టి ఫైనల్ మ్యాచ్ వేదిక ఫిక్స్ అవ్వాలంటే తొలి సెమీస్ రిజల్ట్




రావాల్సిందే. కాగా, ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ ఏలో టీమిండియాతో పాటు న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ ఉన్నాయి. ఫిబ్రవరి 19న ఓపెనింగ్ మ్యాచ్ పాకిస్థాన్ – న్యూజిలాండ్ జట్ల మధ్య జరగనుంది.

# యశస్వి జైస్వాల్‌కు గాయం? ఆ ప్లేస్‌లోకి ఎవరొస్తారో?



రంజీ ట్రోఫీ సెమీస్ మ్యాచ్‌లు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. గుజరాత్ – కేరళ, విదర్భ – ముంబయి మధ్య మ్యాచ్లు జరగనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం నాన్ ట్రావెల్ రిజర్వ్‌లో ఉన్న భారత యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ కూడా రంజీ సెమీస్ లో దిగుతాడని తొలుత వార్తలు వచ్చాయి. తాజాగా అతడికి చీలమండ గాయం తలెత్తడంతో సెమీస్ లో ఆడటం లేదని ముంబయి మేనేజ్మెంట్ వర్గాలు వెల్లడించాయి.

"రంజీ సెమీ ఫైనల్ మ్యాచ్ నుంచి జైస్వాల్ వైదొలిగాడు. ఎడమ చీలమండలో నొప్పితో బాధపడుతున్నాడు. నాగుపుర్‌లో ముంబయి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. కానీ, సౌకర్యంగా అనిపించలేదు. బ్యాటింగ్ చేస్తూ ఇబ్బంది పడ్డాడు. పాత గాయం తిరగబెట్టినట్లుంది. సోమవారం సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్‌సకు వెళ్తాడు. అక్కడే అతడి రికవరీ ప్రాసెస్ ప్రారంభం కానుంది" అని పేర్కొన్నాయి.

### మరొకరిని ఎంపిక చేస్తారా?

ఇప్పుడు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి మరో తలనొప్పి ఎదురైంది. ఒకవేళ యశస్వి జైస్వాల్ పూర్తిగా దూరమైతే మాత్రం.. అతడి ప్లేస్లో రిజర్వ్ ఇంకో ఆటగాడిని ఎంపిక చేయాల్సి ఉంది. తొలుత ప్రధాన స్క్వాడ్‌లోనే అవకాశం లభించినప్పటికీ.. వరుణ్ చక్రవర్తిని తీసుకొనేందుకు యశస్విని నాన్ ట్రావెల్ రిజర్వ్ పక్కన పెట్టారు. ఇప్పుడు మరొకరిని తీసుకుంటారా? లేదా? అనేది తెలియాల్సి ఉంది.

సినిమా

చైతన్యరథం



**బ్లో అప్**

త్రిప్తి ధిమ్రి

# అలనాటి నటి కృష్ణవేణి కన్నుమూత



అలనాటి నటి, నిర్మాత కృష్ణవేణి (101) తుదిశ్వాస విడిచారు. ఆదివారం ఉదయం ఫిల్మ్‌నగర్‌లోని నివాసంలో కన్నుమూశారు. ఆమె మృతిపట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం ప్రకటించారు. కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. సినీ పరిశ్రమకు ఆమె అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్, ఘంటసాల వెంకటేశ్వరరావు, గాయని పి.లీలవంటి ఎంతోమంది ప్రముఖులను 'మనదేశం'తో ఆమె తెలుగు తెరకు పరిచయం చేశారు. ఆ సినిమాకు ఓవైపు నిర్మాతగా వ్యవహరిస్తూనే ఎన్టీఆర్‌కు జోడీగా అందులో నటించారు.

కృష్ణవేణి మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సంతాపం ప్రకటించారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తెలుగు సినీకీర్తిని కృష్ణవేణి నలుదిశలకు చాటారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లాలో 1924 డిసెంబర్ 24న కృష్ణవేణి జన్మించారు. ఆమె తండ్రి వైద్య వృత్తి నిర్వర్తించేవారు. కృష్ణవేణి డ్రామా ఆర్టిస్ట్‌గా కెరీర్ ఆరంభించారు. 1936లో విడుదలైన 'సతీ అనసూయ'తో ఆమె బాలనటిగా సినీరంగంలోకి అడుగుపెట్టారు. సినిమా అవకాశాల్లో భాగంగా కృష్ణవేణి కుటుంబం చెన్నైలో స్థిరపడింది. 1999లో మీర్జాపురం జమీందార్‌తో ఆమె వివాహం జరిగింది. భర్తకు చెందిన శోభనాచల స్టూడియోస్ సారథ్యంలో పలు సినిమాలకు ఆమె నిర్మాతగా వ్యవహరించారు. 'దక్షయజ్ఞం', 'జీవన జ్యోతి', 'భీష్మ', 'గొల్లభామ', 'ఆహుతి'వంటి చిత్రాల్లో కృష్ణవేణి నటించారు.

కృష్ణవేణి మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. -"తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తొలి మహిళా నిర్మాతగా గుర్తింపు పొందిన కృష్ణవేణి తుది శ్వాస విడిచారని తెలిసి చింతించాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. నటిగా, గాయనిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా ఆమె బహుముఖ ప్రజ్ఞ చాటుకున్నారు. ఎన్టీఆర్, ఘంటసాల వెంకటేశ్వరరావులను తెలుగు సినీ పరిశ్రమకు పరిచయం చేసి ప్రత్యేక గుర్తింపు పొందారామె. ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని పేర్కొన్నారు.

విద్యామంత్రి నారా లోకేష్ తన సంతాపాన్ని వెల్లడిస్తూ.. -"తెలుగు సినీ పరిశ్రమకు వన్నె తెచ్చిన గొప్ప వ్యక్తి కృష్ణవేణి. తెలుగు చలన చిత్ర రంగంలో తనదైన ముద్ర వేశారు. స్టూడియో అధినేత, నిర్మాత, నటిగా ఎనలేని సేవలు అందించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" అన్నారు. సినీనటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. -"ఎన్టీఆర్ నట జీవితానికి తొలి అవకాశమిచ్చిన కృష్ణవేణి మృతి బాధాకరం. నటి, నిర్మాత, స్టూడియో అధినేత, బహుముఖ ప్రజ్ఞాశాలి ఆమె. తెలుగు సినీ చరిత్రలో కృష్ణవేణిది ప్రత్యేక అధ్యాయం. 'మనదేశం' వంటి ఎన్నో గొప్ప చిత్రాలు నిర్మించారామె. ఆమె మృతి వ్యక్తిగతంగా మాకు తీరని లోటు. కృష్ణవేణి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా" అని పేర్కొన్నారు.

# జాతీయ అవార్డు కోసం చూస్తున్నా..



'మలార్' నుంచి 'సత్య' వరకూ పాత్ర ఏదైనా సరే తన నటనతో ప్రాణం పోశారు నటి సాయిపల్లవి. అందం, అభినయంతో ఎంతోమంది అభిమానులను సొంతం చేసుకుందీ భామ. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె జాతీయ అవార్డు కోసం తాను ఎదురుచూస్తున్నానన్నారు. అందుకొక బలమైన కారణం ఉందన్నారు. "జాతీయ అవార్డు అందుకోవాలని నాకు ఎంతో ఆశగా ఉంది. ఎందుకంటే, నాకు 21 ఏళ్ల వయసు ఉన్నప్పుడు మా మామ్మ ఓ చీర ఇచ్చింది. పెళ్లి చేసుకున్నప్పుడు దానిని కట్టుకోమని చెప్పింది. అప్పటికి నేనింకా సినిమాల్లోకి రాలేదు. కాబట్టి పెళ్లి చేసుకున్నప్పుడు దానిని కట్టుకుందామనుకున్నా. ఆ తర్వాత మూడేళ్లకు సినిమాల్లోకి అడుగుపెట్టా. నా తొలి చిత్రం 'ప్రేమమ్' కోసం వర్క్ చేశా. పరిశ్రమలోకి వచ్చిన తొలినాళ్లలో ఏదోక రోజు తప్పకుండా ఒక ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకుంటానని నమ్మాను. జాతీయ అవార్డు అంటే ఆ రోజుల్లో ఎంతో గొప్ప. కాబట్టి, దానిని అందుకున్న రోజు ఈ చీర కట్టుకుని అవార్డుల ప్రదానోత్సవానికి హాజరు కావాలని నిర్ణయించుకున్నా. దానిని అందుకున్నా, అందుకోకపోయినా.. ఈ చీర ధరించే వరకూ నాపై ఒత్తిడి ఉంటూనే ఉంటుంది" అని సాయిపల్లవి తెలిపారు. 'గార్గి' చిత్రానికి గాను సాయిపల్లవికి జాతీయ అవార్డు వరిస్తుందని ఆమె అభిమానులు ఎంతో ఆశపడ్డారు. కాకపోతే, చివరకు నిరాశ ఎదురైంది. ఆ ఏడాది నిత్యామేనన్‌ను నేషనల్ అవార్డు వరించింది.

సాయిపల్లవి కథానాయికగా నటించిన రీసెంట్ మూవీ 'తండేల్. దీనిలో నాగచైతన్య హీరోగా నటించారు. చందూ మొండేటి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంది. దేవిశ్రీ ప్రసాద్ స్వరాలు అందించారు. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ దీనిని నిర్మించారు.

# ఓటీటీకి వస్తోన్న ఢాకు..!



బాలకృష్ణ హీరోగా బాబీ దర్శకత్వం వహించిన చిత్రం 'డాకు మహారాజ్'. ప్రజ్ఞా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశీ రౌతేలా, బాబీ దేవోల్ కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన చిత్రం బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంది. దీని ఓటీటీ విడుదల కోసం సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 'నెట్‌ఫ్లిక్స్' తాజాగా 'డాకు మహారాజ్ స్ట్రీమింగ్ డేట్ ప్రకటించింది. ఫిబ్రవరి 21నుంచి తమ ఫ్లాట్‌ఫామ్‌లో వీక్షించవచ్చని తెలిపింది.

తల్లిదండ్రులను కోల్పోయిన వైష్ణవి ప్రాణాలకి లోకల్ ఎమ్మెల్యే నుంచి ముప్పు ఏర్పడిన నేపథ్యంలో.. ఎక్కడో భోపాల్‌లోవున్న డాకు మహారాజ్ తన పేరుని నానాజీగా మార్చుకుని వైష్ణవిని రక్షించడానికి వస్తాడు. ఇంతకీ ఈ మహారాజ్ ఎవరు? భోపాల్లో ఎందుకు ఉండాల్సి వచ్చింది? వైష్ణవికీ, అతనికీ సంబంధమేమిటి? ఈ కథతో బాబీ దేవోల్, శ్రద్ధా శ్రీనాథ్, ప్రజ్ఞా జైస్వాల్‌లకు సంబంధమేమిటనే విషయాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే!.

# పిల్లలను వదిలేయండి.. ప్లీజ్!



తన భర్త, నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి తర్వాత పిల్లల వ్యక్తిగత గోప్యత విషయంలో ఎన్నో జాగ్రత్తలు పాటిస్తున్నారు నటి కరీనాకపూర్. ఇందులో భాగంగానే తన పిల్లల ఫొటోలు తీయొద్దని ఇటీవల ఫొటోగ్రాఫర్లకు ఆమె విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. తండ్రి రణ్‌ధీర్ కపూర్ పుట్టినరోజు వేడుకలకు పిల్లలతో కలిసి హాజరయ్యారు కరీనాకపూర్. ఈవెంట్లోకి ఆమె అడుగు పెడుతోన్న సమయంలో పలువురు ఫొటోలు తీసేందుకు ఆసక్తి కనబరిచారు. దీంతో ఆమె.. "నా ఫొటోలు మాత్రమే తీసుకోండి. దయచేసి పిల్లల ఫొటోలను తీయొదు. ఇప్పటికే ఈ విషయం గురించి మీ అందరితో చెప్పాను" అని అన్నారు. దీంతో ఫొటోగ్రాఫర్లు ఆమె ఫొటోలు మాత్రమే తీసుకున్నారు. అక్కడి నుంచి వెళ్తున్న సమయంలోనూ కరీనా మరోసారి రిక్వెస్ట్ చేశారు. పిల్లల ప్రైవేసికి భంగం కలిగించవద్దన్నారు..

గత నెలలో సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. చోరీ కోసం వారి ఇంట్లోకి ప్రవేశించిన దుండగుడు అతడిపై ఆరుసార్లు కత్తితో దాడి చేశాడు. సైఫ్, అతడి కుటుంబ సభ్యులు నిద్రలో ఉండగా.. అతడి చిన్న కుమారుడు జేహ్ గదిలోకి దుండగుడు వెళ్లాడు. దీంతో కేర్‌టేకర్ కేకలు వేయగా సైఫ్ అక్కడికి చేరుకొన్న సమయంలో పెనుగులాట జరిగింది. ఈ క్రమంలో సైఫ్‌కు ఆరుచోట్ల కత్తి గాయాలయ్యాయి. శస్త్రచికిత్స అనంతరం ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు. దాడి తర్వాత కరీనాకపూర్ ఫొటోగ్రాఫర్లను విజ్ఞప్తి చేశారు. అంతేకాదు.. కరీనా, సైఫ్‌ల ఫొటోల కోసం కూడా వారి నివాసం వద్ద ఉండొద్దని పీఆర్ టీమ్ తెలిపింది. ఏదైనా ఈవెంట్లలో కనిపిస్తే ఈ దంపతుల చిత్రాలు తీసుకోమని సూచించింది.

# 'ఆహా'.. 'మార్కో' ఇక్కడ కూడా..!



ఉన్ని ముకుందన్ హీరోగా దర్శకుడు హనీఫ్ తెరకెక్కించిన చిత్రం 'మార్కో'. మలయాళ యాక్షన్ థ్రిల్లర్ మూవీ థియేటర్లలో గతేడాది డిసెంబరు 20న విడుదలై హిట్‌గా నిలిచింది. దీంతో చిత్రబృందం డిసెంబరు 31న 'మార్కో' చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేశారు. బాక్సాఫీసు వద్ద రూ.100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టిన సినిమా ఇప్పటికే 'సోనీలైవ్'లో స్ట్రీమింగుకు అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. తమ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ వేదికగా చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తాజాగా ఓటీటీ సంస్థ ఆహా ప్రకటించింది. ఈనెల 21నుంచి దీనిని చూడొచ్చని తెలిపింది. ఈ ఫ్లాట్‌ఫామ్‌లో కేవలం తెలుగు వెర్షన్ మాత్రమే అందుబాటులో ఉండనుంది.

కథేంటంటే?: అడట్టు కుటుంబం పెంచుకున్న వారసుడు మార్కో (ఉన్ని ముకుందన్). తన వారసత్వం విషయంలో ఇంట్లో భిన్నాభిప్రాయాలున్నా.. ఇంటికి పెద్ద కొడుకైన జార్జ్ (సిద్ధిఖ్) తన సొంత తమ్ముడు విక్టర్ (ఇషాన్ షౌకత్)తో సమానంగా మార్కోని చూస్తాడు. అంధుడైన విక్టర్కి మార్కో అంటే ప్రాణం. తనకి కళ్లోస్తే మొదట చూసేది అతడినే అని చెబుతుంటాడు. అలాంటి విక్టర్‌పై కొంతమంది యాసిడ్‌తో దాడి చేసి హత్యచేస్తారు. ఈ దారుణం ఎందుకు జరిగింది? దానికి కారకులు ఎవరు? వారిని మార్కో ఎలా మట్టుబెట్టాడన్నది మిగతా కథ.

# ఈ జింకే నా పిల్ల..!

"ఈ జింకే నా పిల్ల.. ఆమె కోసం పాటలు పాడనిదే నాకు నిద్రపట్టదు" అంటూ తన ప్రేయసిని ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నాడు ఓ ప్రేమికుడు. 'కళ్లు గుడ్డివి కావు.. కానీ మనసు గుడ్డిదే'నని కవితలు కూడా చెప్తున్నాడు. మరి ఇంతకీ ఈ కవితలకు తన ప్రియురాలి సమాధానమేంటో తెలుసుకోవాలంటే 'వా వాతియారే' సినిమా చూడాల్సిందే.

తమిళ కథానాయకుడు కార్తి ప్రధాన పాత్రలో నలన్ కుమారసామి తెరకెక్కిస్తున్న చిత్రం 'వా వాతియారే'. కృతిశెట్టి కథానాయిక. తాజాగా ఈ సినిమాలోని 'ఉయిర్ పతికామా' అంటూ సాగే మొదటి గీతాన్ని విడుదల చేసింది చిత్రబృందం. ఇందులో కార్తి, కృతిల స్టెప్పులు, వారి కెమిస్ట్రీ సినీప్రియులను అలరిస్తోంది. సంతోశ్ నారాయణన్ ఈ గీతాన్ని స్వరపరిచారు.